తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
శుక్రవారం
17 జూలై 2026
పేజీలు : 8




## మంచిప్ప జలాలు అందక నిరాశలో రైతులు.. ధ్వంసమైన చెక్ డ్యామ్ లు .. రైతు భరోసా, బోనస్, యూరియా, విద్యుత్ సమస్యలతో సతమతమవుతున్న అన్నదాత

ప్రత్యేక కథనం

**సిరికొండ, జూలై 16 (జనం సాక్షి):**
ఒకవైపు ఖరీఫ్ సీజన్ ప్రారంభమై రైతులు నారుమడులు వేసి వరి నాట్లు పూర్తి చేసి పంటను కాపాడుకునేందుకు శ్రమిస్తుంటే, మరోవైపు సాగునీటి కొరత, దెబ్బతిన్న చెక్‌డ్యామ్‌లు, యూరియా పంపిణీలో అవ్యవస్థ, రైతు భరోసా ఆలస్యం, సన్న వడ్ల బోనస్‌పై నెలకొన్న అనిశ్చితి, విద్యుత్ సమస్యలు సిరికొండ మండల రైతులను తీవ్ర ఆందోళనకు గురి చేస్తున్నాయని స్థానిక రైతులు, బీఆర్ఎస్ నాయకుడు భూషణ్ రెడ్డి పేర్కొన్నారు.
ఆనాటి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు తెలంగాణ రాష్ట్రంలో సాగునీటి విప్లవానికి శ్రీకారం చుడుతూ గోదావరి జలాలను చివరి ఆయకట్టు వరకు తీసుకెళ్లాలనే లక్ష్యంతో కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించారని భూషణ్ రెడ్డి గుర్తు చేశారు. నిజామాబాద్ జిల్లాలోని సిరికొండ మండల రైతులకు శాశ్వత సాగునీటి భరోసా కల్పించేందుకు ప్యాకేజీ?21 ద్వారా మంచిప్ప జలాలను తీసుకురావాలనే ప్రణాళిక రూపొందించారని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ ప్రత్యేక చొరవతో ఈ ప్రాంత రైతుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని పైప్‌లైన్ వ్యవస్థను ఏర్పాటు చేసి చెరువులు, కాలువలు, వాగుల ద్వారా సాగునీరు అందించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేశారని చెప్పారు. ఈ ప్రణాళిక ప్రకారం మంచిప్ప చెరువు నుంచి పైప్‌లైన్ ద్వారా నీటిని తుంపల్లి?గడ్కోల్ సమీపంలోని కప్పల వాగులోకి

వార్తా లోపలి పేజీలో

## విత్తనాల విక్రయ వివరాలు తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి

### డీలర్లకు ఏఓ నర్సయ్య ఆదేశం

**సిరికొండ, జూలై 16 (జనంసాక్షి):**
సిరికొండ మండల రైతు వేదికలో మండల వ్యవసాయ అధికారి నర్సయ్య ఆధ్వర్యంలో పెస్టిసైడ్, విత్తనాల (సీడ్స్) డీలర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు, పురుగుమందులు అందించడంతో పాటు వ్యవసాయ శాఖ నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని డీలర్లకు సూచించారు. ఈ సందర్భంగా ఏఓ నర్సయ్య మాట్లాడుతూ, రైతులకు విక్రయించిన ప్రతి విత్తనం వివరాలను తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. విక్రయాల రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరించాలని, ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల మేరకే వ్యాపార కార్యకలాపాలు నిర్వహించాలని సూచించారు. యూరియా ఎరువుతో ఎలాంటి లింక్ ప్రొడక్టులు బలవంతంగా



విక్రయించరాదని స్పష్టం చేశారు. రైతులను ఒత్తిడి చేసి ఇతర ఉత్పత్తు లను కొనుగోలు చేయించే ప్రయత్నాలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాంటి ఫిర్యాదులు వచ్చినా, తనిఖీల్లో నిబంధనల ఉల్లంఘన జరిగినట్లు తేలినా సంబంధిత డీలర్ల లైసెన్సులను రద్దు చేయడంతో పాటు చట్టపరమైన చర్యలు కూడా తీసుకుంటామని తెలిపారు. వ్యవసాయ శాఖ చేపట్టే కార్యక్రమాలు, తనిఖీలు, రైతులకు నాణ్యమైన ఇన్‌పుట్ల సరఫరాలో పూర్తి స్థాయిలో సహకరిస్తామని సమావేశంలో పాల్గొన్న పెస్టిసైడ్, సీడ్స్ డీలర్లు హామీ ఇచ్చారు. సమావేశంలో మండల వ్యవసాయ శాఖ సిబ్బంది, మండలంలోని పలువురు డీలర్లు పాల్గొన్నారు.

## నందిపేట తహసీల్దార్ కార్యాలయంను తనిఖీ చేసిన కలెక్టర్

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి జూలై 16 జనంసాక్షి :**
నందిపేట మండల తహసిల్దార్ కార్యాలయాన్ని కలెక్టర్ ఇలా త్రిపాఠి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యాలయంలోని రికార్డులను పరిశీలించిన సందర్భంగా లోపాలను గుర్తించి, తహసిల్దార్, సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. విధుల్లో నిర్లక్ష్యం వహించినా, అక్రమాలకు తావు కల్పించినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రభుత్వ స్థలాలు, అసైన్డ్ భూములు కబ్జాకు అన్యాక్రాంతం కాకుండా చూడాల్సిన బాధ్యత రెవెన్యూ అధికారులదేనని స్పష్టం చేశారు. ఈ విషయంలో ఎవరైనా అక్రమాలకు పాల్పడితే ఎంతమాత్రం ఉపేక్షించబోమని కలెక్టర్ స్పష్టం చేశారు. రికార్డులను పక్కాగా నిర్వహిస్తూ, ప్రజలకు అందుబాటులో ఉంటూ సమర్థవంతంగా సేవలు అందించాలని సూచించారు. కలెక్టర్ వెంట ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియ ఉన్నారు.



## చిరుతపులి వేట కేసును ఛేదించిన అటవీశాఖ అధికారులు

**ఇందల్వాయి జులై. 16 ( జనంసాక్షి )**
నిజామాబాద్ అటవీ డివిజన్ పరిధిలోని ఇందల్వాయి అటవీ క్షేత్రం, ఆమ్సన్‌పల్లి బీట్, కంపార్ట్‌మెంట్ నెం. 416లో సుమారు మూడు నుండి ఐదు నెలల క్రితం జరిగిన చిరుతపులి వేట ఘటనను అటవీశాఖ అధికారులు విజయవంతంగా ఛేదించారు. విశ్వసనీయ సమాచారం మేరకు అటవీశాఖ అధికారులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి, అక్కడ లభించిన ఆధారాలు, సాంకేతిక సమాచారాన్ని విశ్లేషించి, విస్తృత స్థాయిలో దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో అడవి పందుల వేట కోసం ఏర్పాటు చేసిన ఉచ్చులో ఒక చిరుతపులి చిక్కుకోగా, అనంతరం కొందరు వ్యక్తులు దానిని కర్రలతో కొట్టి చంపినట్లు వెల్లడైంది. అనంతరం నిందితులు చిరుతపులి మృతదేహాన్ని ధర్పల్లి గ్రామ శివారులోని ఒక మామిడి తోటకు తరలించి, దాని చర్మాన్ని ఒలిచి, నాలుగు పంజాలను వేరు చేసి, మిగిలిన శరీర భాగాలను సమీపంలోని బావిలో పడవేసినట్లు దర్యాప్తులో వెల్లడైంది. అటవీశాఖ అధికారులు బావిలో నుంచి కుళ్లిపోయిన చిరుతపులి చర్మాన్ని స్వాధీనం చేసుకుని పశువైద్యాధికారి ద్వారా పరీక్షించగా అది చిరుతపులి చర్మమేనని నిర్ధారణ అయింది. దర్యాప్తు సందర్భంగా వేటకు ఉపయోగించిన ఉచ్చులు, వేట సామగ్రి, చిరుతపులి గోర్లు మరియు ఇతర కీలక ఆధారాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో ముగ్గురు నిందితులను అరెస్టు చేయగా, మరో నిందితుడు మరియు ఇతర ప్రమేయం ఉన్న వ్యక్తుల కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. ఈ ఘటనకు సంబంధించి వన్యప్రాణి (సంరక్షణ) చట్టం, 1972 (సవరణ?2022) మరియు తెలంగాణ అటవీ చట్టం, 1967లోని సంబంధిత నిబంధనల ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగుతోంది. నిందితులను న్యాయస్థానంలో హాజరుపరచి రిమాండ్‌కు తరలించడం జరిగింది. నిజామాబాద్ అటవీ డివిజన్‌లో వన్యప్రాణుల సంరక్షణకు అటవీశాఖ అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది. వన్యప్రాణులను వేటాడడం, వాటి అవయవాలను అక్రమంగా స్వాధీనం చేసుకోవడం, విక్రయించడం లేదా రవాణా చేయడం తీవ్రమైన శిక్షార్హమైన నేరమని ప్రజలకు విజ్ఞప్తి చేస్తోంది. ఇలాంటి అక్రమ కార్యకలాపాలపై సమాచారం తెలిసిన వెంటనే సమీప అటవీ అధికారులకు తెలియజేసి వన్యప్రాణుల సంరక్షణలో భాగస్వాములు కావాలని కోరుతోంది.



# సిరికొండ రైతుకు దక్కని సాగునీరు... ప్యాకేజీ- 21 ఏమైంది?

## సిరికొండ మండలం లో అట్టడుగు కు చేరిన భుగర్భజలాలు...



మళ్లిస్తే తుంపల్లి, కొండాపూర్, గడ్కోల్, తళ్ల రామడుగు, కొండూరు, చిన్న వాల్గొట్, పెద్ద వాల్గొట్, పోతునర్‌తో పాటు పరిసర గ్రామాల వేలాది ఎకరాల భూములకు సాగునీరు అందే అవకాశం ఉండేదని ఆయన పేర్కొన్నారు. ఈ ప్రాంతంలోని చెరువులు నిండి భూగర్భ జలాలు పెరిగి బోర్లు రీచార్జ్ అయ్యేవని, రైతులు వర్షాలపై ఆధారపడే పరిస్థితి తగ్గేదని తెలిపారు.

అయితే ప్రభుత్వం మారిన తర్వాత ప్యాకేజీ?21 పనులపై ఆశించిన స్థాయిలో దృష్టి సారించలేదని భూషణ్ రెడ్డి ఆరోపించారు. రైతులకు ఎంతో ఉపయోగపడే ఈ ప్రాజెక్టు పనులు నత్తనడకన సాగడంతో రైతుల ఆశలు నెరవేరలేదని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా ఎగువ ప్రాంతాలకు నీటిని పంపించే మోటార్లను కూడా పూర్తిస్థాయిలో వినియోగించకపోవడం వల్ల ఈ ప్రాంతానికి నీరు ఆలస్యంగా చేరుతోందని పేర్కొన్నారు. గత నెల రోజులుగా బీఆర్ఎస్ నాయకులు, రైతులు ప్రభుత్వ దృష్టికి సమస్యలను తీసుకెళ్లడం, నిరంతరం ఒత్తిడి తీసుకురావడంతోనే పంపింగ్ ప్రక్రియ మళ్లీ ప్రారంభమైందని అన్నారు.

రైతుల సమస్యలను పరిష్కరించాల్సిన సమయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజకీయ విమర్శలకు ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నారని భూషణ్ రెడ్డి విమర్శించారు. ఇటీవల జరిగిన ఒక సమావేశంలో బీఆర్ఎస్ నాయకుల రక్తం చల్లితే పంటలు పండుతాయనే భావంతో వ్యాఖ్యానించడం రైతులను తీవ్రంగా బాధించిందన్నారు. రైతుల చెమటతోనే పంటలు పండుతాయని, రైతుల కష్టాన్ని గౌరవించడం ప్రభుత్వాల బాధ్యత అని పేర్కొన్నారు.

ఇదిలా ఉండగా గత ప్రభుత్వం రైతుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని నిర్మించిన చెక్‌డ్యామ్‌లు నేడు నిర్లక్ష్యానికి గురయ్యాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గత ఏడాది భారీ వర్షాలకు గడ్కోల్, చిన్న వాల్గొట్ ప్రాంతాల్లోని చెక్‌డ్యామ్‌లు తెగిపోవడంతో పాటు ముత్యాల చెరువు కూడా దెబ్బతిన్నదని తెలిపారు. దాదాపు సంవత్సరం గడుస్తున్నా ఇప్పటి వరకు పునరుద్ధరణ పనులు చేపట్టలేదని ఆరోపించారు. ఎన్నిసార్లు స్థానిక ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లినా సమస్య అలాగే కొనసాగుతోందని, ముఖ్యంగా గడ్కోల్ రైతులు సాగునీటి ఇబ్బందులతో తీవ్రంగా నష్టపోతున్నారని పేర్కొన్నారు.

చెక్‌డ్యామ్‌లు రైతులకు కేవలం నీటి నిల్వ కేంద్రాలు మాత్రమే కావని, భూగర్భ జలాలను పెంచే జీవనాధారాలని భూషణ్ రెడ్డి అన్నారు. గత ప్రభుత్వం రైతుల శాశ్వత ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని కోట్ల రూపాయలు వెచ్చించి నిర్మించిన చెక్‌డ్యామ్‌లు, చిన్న నీటి వనరులు నేడు శిథిలావస్థకు చేరుకోవడం బాధాకరమని పేర్కొన్నారు. వర్షాకాలంలో తెగిపోయిన చెక్‌డ్యామ్‌లకు ఇప్పటి వరకు పునరుద్ధరణ పనులు చేపట్టకపోవడం వల్ల ఈ ఏడాది కూడా వర్షపు నీరు వృథాగా పోయే పరిస్థితి నెలకొందన్నారు. చెక్‌డ్యామ్‌లు బాగుండి ఉంటే వేలాది ఎకరాలకు భూగర్భ జలాలు అందుబాటులోకి వచ్చి రైతులు బోర్లపై ఆధారపడాల్సిన అవసరం ఉండేది కాదన్నారు.

ముఖ్యంగా గడ్కోల్, మరియు కప్పల వాగు పరివాహక ప్రాంతాల్లో కొన్ని తెగిపోయిన చెక్‌డ్యామ్‌ల కారణంగా రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. ముత్యాల చెరువు తెగిపోవడంతో ఆ పరిసర ప్రాంత రైతులు పంటలకు నీరు అందక ఇబ్బందులు పడుతున్నారని, ఇప్పటికైనా ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించి మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేశారు.

రైతులకు ఆర్థిక భరోసా కల్పిస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా నిధులను కూడా సకాలంలో విడుదల చేయడం లేదని భూషణ్ రెడ్డి విమర్శించారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమైన తర్వాత కూడా రైతులు పెట్టుబడి కోసం అప్పులు చేయాల్సి వస్తోందని, రైతు భరోసా ఆలస్యం కారణంగా వడ్డీ భారం పెరుగుతోందని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు కాకపోవడం రైతులను నిరాశకు గురిచేస్తోందన్నారు.

సన్న వడ్లకు బోనస్ విషయంలో కూడా ప్రభుత్వం కొత్త నిబంధనలు తీసుకొస్తోందని ఆయన ఆరోపించారు. గతంలో 33 రకాల సన్న వడ్లకు బోనస్ వర్తించే విధంగా జాబితా ఉండేదని, ఇప్పుడు కేవలం 7 రకాలకే పరిమితం చేస్తున్నారనే పరిస్థితి కనిపిస్తోందని పేర్కొన్నారు. అంతేకాకుండా ఆ 7 రకాల సన్న వడ్లకు కూడా ఆన్‌లైన్ నమోదు తప్పనిసరి చేయాలని మండల వ్యవసాయ అధికారులు డీలర్లకు సూచించినట్లు రైతులు చెబుతున్నారని తెలిపారు.

అయితే సిరికొండ మండలంలోని అనేక గ్రామాల్లో రైతులు ఇప్పటికే రెండు నెలల క్రితమే విత్తనాలు కొనుగోలు చేశారని, నారుమడులు వేసి, నాట్లు కూడా పూర్తి చేసి దాదాపు ఇరవై రోజులు గడిచిందని అన్నారు. ఇలాంటి సమయంలో ఇప్పుడు డీలర్ల నుంచి ఫోన్ చేసి "విత్తనాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోండి" అని చెప్పడం రైతులను అయోమయానికి గురి చేస్తోందని పేర్కొన్నారు. ఈ ప్రక్రియను విత్తనాలు విక్రయించే సమయంలోనే పూర్తి చేయాల్సింది పోయి, పంట సాగు మధ్యలో రైతులను కార్యాలయాల చుట్టూ తిప్పడం సరైన విధానం కాదని విమర్శించారు.

యూరియా పంపిణీలో ప్రభుత్వం వైఫల్యం స్పష్టంగా కనిపిస్తోందని భూషణ్ రెడ్డి ఆరోపించారు. ఇటీవల మండలానికి చెందిన ఒక రైతు యూరియాను యాప్‌లో బుక్ చేసుకుని ఆటోకు కిరాయి పెట్టుకుని డీలర్ వద్దకు వెళ్లగా, యాప్‌లో సాంకేతిక సమస్య ఉందని, సర్వర్ పనిచేయడం లేదని, యూరియా ఇవ్వలేమని చెప్పడంతో నిరాశగా వెనుదిరిగిన ఘటన చోటుచేసుకుందని తెలిపారు. ఇలాంటి సంఘటనలు ఒక్కటే కాదని, మండలంలో అనేక మంది రైతులు ఇదే సమస్యను ఎదుర్కొంటున్నారని అన్నారు.

యాప్ సరిగా పనిచేయకపోవడం వల్ల రైతులు పలుమార్లు డీలర్ల వద్దకు వెళ్లాల్సి వస్తోందని, రవాణా ఖర్చులు, కూలీ ఖర్చులు భరించడం తప్ప రైతుకు ఎలాంటి ప్రయోజనం ఉండడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రైతు ఒకరోజు పని మానుకుని, ఆటోకు డబ్బులు పెట్టుకుని ఎరువుల కోసం వెళ్తే చివరకు ఖాళీ చేతులతో తిరిగి రావాల్సిన పరిస్థితి ఏర్పడడం దురదృష్టకరమన్నారు.

వ్యవసాయానికి అత్యంత కీలకమైన విద్యుత్ సరఫరా కూడా అస్తవ్యస్తంగా మారిందని భూషణ్ రెడ్డి విమర్శించారు. ఏ సమయంలో కరెంట్ వస్తుందో, ఎంతసేపు ఉంటుందో తెలియని పరిస్థితిలో రైతులు మోటార్ల వద్దే కాపలా కాయాల్సి వస్తోందన్నారు. విద్యుత్ సరఫరాలో స్థిరత్వం లేకపోవడంతో పంటలకు అవసరమైన సమయంలో నీరు అందించడం కష్టంగా మారిందని పేర్కొన్నారు.

రైతు సంక్షేమమే లక్ష్యమని చెప్పుకునే ప్రభుత్వం క్షేత్రస్థాయిలో రైతుల సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించాలని భూషణ్ రెడ్డి డిమాండ్ చేశారు. ప్యాకేజీ?21 పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేసి మంచిప్ప జలాలను కప్పల వాగులోకి విడుదల చేయాలని, దెబ్బతిన్న గడ్కోల్ చెక్‌డ్యామ్ ను వెంటనే పునరుద్ధరించాలని కోరారు. రైతు భరోసాను సకాలంలో విడుదల చేయడంతో పాటు సన్న వడ్ల బోనస్‌పై స్పష్టత ఇవ్వాలని, యూరియా కొరతను నివారించాలని, నాణ్యమైన విద్యుత్ సరఫరా కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రైతు బాగుంటేనే గ్రామం బాగుంటుందని, గ్రామం బాగుంటేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్న భూషణ్ రెడ్డి, రైతుల కష్టాలను గుర్తించి ప్రభుత్వం వెంటనే స్పందించాలని, లేకుంటే రైతులతో కలిసి ప్రజాస్వామ్యబద్ధంగా ఉద్యమాలు చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు.

# ప్రజల్లో తన ఉనికిని కాపాడుకోవడం కోసమే ప్రశాంత్ రెడ్డి నిరాహార దీక్ష నాటకం

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి జూలై 16: జనం సాక్షి**

ప్రజల్లో తన ఉనికిని కాపాడుకోవడానికి ప్రశాంత్ రెడ్డి నిరాహార దీక్ష చేయడం జరిగిందని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కాటిపల్లి నగేష్ రెడ్డి అన్నారు. గురువారం ఆయన కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2022 జూన్ 2వ తేదీన భీంగల్ పట్టణంలో 35 కోట్లతో 100 పడకల ఆస్పత్రికి ఫౌండేషన్ వేసినప్పుడు మూడు నెలల్లో నిర్మిస్తామని చెప్పి 18 మాసాలు నత్త నడకన సాగించి చివరకు 17 కోట్ల పనులు మాత్రమే చేశారు. సుమారు 6 కోట్ల రూపాయలతో చేపల మార్కెట్ కొరకు మంజూరు చేసుకొని 18 మాసాలలో 1.5 కోట్ల పనులు మాత్రమే చేశారు. పురాతన కట్టడంగా ఉన్న తహసీల్ కార్యాలయాన్ని కూలగొట్టి ప్రజలకు అందుబాటులో లేకుండా 2 కిలోమీటర్ల దూరంలో బబి హాస్టల్ లోకి మార్చడం జరిగింది.రోడ్ నిర్మాణం కొరకు 25 కొరకు మంజూరు చేసుకొని అక్కడ 17 కోట్ల వరకే పనులు చేశారు. దానికి మహేష్ కుమార్ గౌడ్ గారు మూడు కోట్లు నిధులు ఇప్పించడం జరిగింది మరో నాలుగున్నర కోట్ల పనులు పూర్తి అయినాయి వాటికి కూడా బిల్లు ఇప్పిస్తామని చెప్పడం జరిగింది. అదే సమయంలో హైదరాబాదులో సచివాలయం కొరకు 500 కోట్లు అంచనా పెట్టుకొని నీ ఆధ్వర్యంలో మరో 500 కోట్లు అదనంగా మంజూరు చేసుకొని సుమారు 1000 కోట్లు మంజూరు చేసుకొని తొమ్మిది మాసలలో దానిని పూర్తి చేయడం జరిగింది. మరి అదే సమయంలో ఎందుకు బాల్కొండ నియోజకవర్గంలో జరిగే పనులను పూర్తి చేయలేదు అని నగేష్ రెడ్డి ప్రశ్నించారు. అక్కడ 1000 కోట్లతో పనులను 9 మాసాలలో పూర్తి చేసిన నీవు బాల్కొండలో 50 కోట్లతో 18 మాసాలలో పనులు పూర్తి చేయాలని చిత్తశుద్ధి లేదా అని అన్నారు. నీ హయాంలో పనులను మంజూరు చేసుకుని వాటిని ఆలస్యం చేసి ఇప్పుడు మా పిసిసి అధ్యక్షునిపై అభండాలు వేయడం సరైనది కాదు. సర్పంచ్ ఎన్నికల్లో సుమారు 75% మేము గెలుచుకున్నాము భీంగశ్రీ మున్సిపల్ ఎన్నికల్లో నిన్ను చిత్తుచిత్తుగా ఓడించి ఆ స్థానాన్ని మేము కైవసం చేసుకున్నాము. మేము ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నాము.సునీల్ రెడ్డి సారథ్యంలో మున్సిపల్ లో 8 స్తనాలు గెలుచుకొని మున్సిపల్ చైర్మన కైవసం చేసుకున్నాము.మీరు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారు.,10 సంవత్సరాలు అధికారంలో ఉండి నిజామాబాద్ కు ఏమి చేశావని ప్రశాంత్ రెడ్డిని నగేష్ రెడ్డి ప్రశ్నించారు. నిజామాబాద్లో బైపాస్ రోడ్డు పనులు నత్తనడకన నడిచాయి. జిల్లాలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు జరిగిన పనులే తప్ప మళ్ళీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి వచ్చాక పనులు నడుస్తున్నాయి. 38 వేల కోట్లతో ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టును తీసుకువచ్చి దానికి మేము 5000 వేల కోట్లు ఖర్చు చేస్తే మీరు వచ్చాక 6 వేల కోట్లు ఖర్చు చేసి సుమారు 11 వేల కోట్లు ఖర్చు చేసిన తర్వాత ప్రాణహిత చేవెళ్ల డిజైన్ మార్చి కాళేశ్వరం తీసుకువచ్చి మొదట 88 వేల కోట్ల డిజైన్ తెచ్చి తర్వాత లక్ష 11 వేల కోట్ల డిజైన్ తీసుకువచ్చి ఖర్చు పెట్టారు. ఇప్పుడి వరకు దాని పనులు నత్త నడకన నడుస్తున్నాయి. మంచిప్ప 20,21 ప్యాకేజ్ కు సుదర్శన్ రెడ్డి గారు మంత్రిగా 9 వేల 500 కోట్లు ఖర్చు చేశారు మీరు వచ్చాక 300 కోట్లు ఖర్చు చేస్తే మంచిప్ప ప్యాకేజ్ పూర్తి అవుతుందే.సుమారు లక్ష పై ఎకరాలు సాగు అవుతుండే. మళ్ళీ దానిని మళ్ళీ డిజైన్ మార్చి 3 వేళ కోట్లకు తీసుకువెళ్లారు.కేవలం 1600 కోట్లతో పైపులు వేసారు అంతే.ఎందుకంటే అందులో కమిషన్ తీసుకున్నావు. మిషన్ భగీరథ పథకంతో ఎంతో అవినీతి చేశావు. ఆ అవినీతి సొమ్ము ఆరగాకనే ప్రశాంత్ రెడ్డి దొంగ నిరహార దీక్ష చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఒకపైపు సంక్షేమాన్ని,మరోపక్క అభివృద్ధిని సమానంగా ముందుకు తీసుకెళ్తున్నారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను అన్ని నెరవేరుస్తున్నాము. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు చిత్త శుద్ధితో ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నాము, పది సంవత్సరాలలో మీరు ఎన్నడు ఇవ్వని రేషన్ కార్డులను మేము అధికారంలోకి వచ్చాక అర్హులకు రేషన్ కార్డులు మంజూరు చేశాం. అందరికీ సన్నబియం ఇస్తున్నాము. 5 లక్షలు నుండి 10 లక్షల వరకు పెంచడం జరిగింది. రైతులకు రైతు బంధు మీలాగా గుట్టలకు వెయ్యడం లేదు పంట పండించే భూములకు వేస్తున్నారు. గతం బి ఆర్ ఎస్ ఆధ్వర్యంలో ఇచ్చిన దళిత బందులో కమిషన్ లు తీసుకున్నారు.మున్సిపల్ ఎన్నికల్లో ఇచిన హామీలు నెరవేరుస్తున్నాం. లింబాద్రి గుట్టకు 4 కోట్లు మంజూరు చేయడం జరిగింది. భీమ్గల్ పట్టణానికి అదనంగా 15 కోట్లు ఇచ్చాము.మేము చేస్తున్న సంక్షేమం చూసి ఓర్వలేక ప్రశాంత్ రెడ్డి దొంగ దీక్ష. రాబోయే రోజుల్లో మళ్ళీ కాంగ్రెస్ పార్టీ కి ప్రజలు పట్టం కడతారు. ప్రశాంత్ రెడ్డి మీరు మీ పార్టీని కాపాడుకోవడానికే దొంగ దీక్ష.నీకున్న రోడ్ల భావనల శాఖ ద్వారా జిల్లాకు ఏం తెచ్చావు.ఆగస్టు 15 వరకు అని అల్టిమేట్ జారి చేశావు. నవ ఏమి చేసిన అంచలంచెలుగా మేము ఇచ్చిన అన్ని హామీలు నెరవేర్చి తీరుతాం మాకు 5 సంవత్సరాల గడువు ఇచ్చారు అంతలోపు ఇచ్చిన హామీలు నెరవేరుస్తాం మళ్ళీ అధికారంలోకి మేమే వస్తాం.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు రత్నాకర్ గౌడ్, గాదరి గోపి,కోశాధికారి భక్త వత్సలం, జిల్లా యస్టీ సెల్ అధ్యక్షులు యాదగిరి, జావీద్ అక్రం, స్పోక్స్ పర్సన్ లింగన్న, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు విపుల్ గౌడ్, బీసీ సెల్ అధ్యక్షులు నరేందర్ గౌడ్, బాల నర్సయ్య, రవి, గణేష్, పూర్ణ చందర్, కిష్టా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రత్యామ్నాయ పంటల సాగుతో ఎల్‌నినో ప్రభావాన్ని అధిగమించాలి: కలెక్టర్ కోయ శ్రీహర్ష

- రైతులకు అవసరమైన విత్తనాలు సమృద్ధిగా అందుబాటులో ఉన్నాయి
- వ్యవసాయ శాఖ సూచనల మేరకు పంటల సాగు చేపట్టాలి

**పెద్దపల్లి,జూలై 16(జనంసాక్షి) :**



ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించి వ్యవసాయ శాఖ సూచనలకు అనుగుణంగా సాగు పనులు చేపట్టాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షలి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలో ఎల్‌నినో ప్రభావంపై వ్యవసాయ శాఖ నిర్వహించిన అంచనాల ప్రకారం 207 గ్రామాలు మోస్తరు ప్రభావానికి గురయ్యే అవకాశం ఉందని,అయితే తీవ్ర ప్రభావం లేదా స్వల్ప ప్రభావం ఉన్న గ్రామాలు ఏవీ లేవని కలెక్టర్ తెలిపారు.జూలై 15 నాటికి జిల్లాలో మొత్తం 91,136 ఎకరాల్లో పంటల సాగు అంచనా వేయగా, ఇందులో 10,510 ఎకరాలు వర్షాధార పంటలు, 80,626 ఎకరాలు సాగునీటి ఆధారిత పంటలు ఉన్నాయని తెలిపారు. ఇంకా 1,84,671 ఎకరాల్లో సాగు చేపట్టాల్సి ఉందని పేర్కొన్నారు.ఈ నేపథ్యంలో జూలై 16 నుంచి 31 వరకు జిల్లాలో 89,892 ఎకరాల్లో వివిధ పంటల సాగుకు వ్యవసాయ శాఖ కార్యాచరణ ప్రణాళిక రూపొందించిందని కలెక్టర్ తెలిపారు. ఇందులో 84,500 ఎకరాల్లో వరి, 1,814 ఎకరాల్లో కందులు, 1,182 ఎకరాల్లో పెసల్లు, 186 ఎకరాల్లో మినుములు, 136 ఎకరాల్లో అలసందలు, 16 ఎకరాల్లో ఉలవలు, 8 ఎకరాల్లో ఆముదం, 925 ఎకరాల్లో మొక్కజొన్న, 3 ఎకరాల్లో పశుగ్రాస జొన్న, 471 ఎకరాల్లో కూరగాయలు, 651 ఎకరాల్లో ఇతర పంటలు సాగు చేయనున్నట్లు తెలిపారు.ప్రతిపాదిత సాగుకు అవసరమైన 17,259.03 క్వింటాళ్ల విత్తనాలకు గాను జిల్లాలో ఇప్పటికే 21,564.44 క్వింటాళ్ల విత్తనాలను అందుబాటులో ఉంచినట్లు కలెక్టర్ తెలిపారు. రైతులకు విత్తనాల కొరత తలెత్తకుండా అన్ని చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని గ్రామ స్థాయిలో వ్యవసాయ విస్తరణ అధికారులు రైతులకు అవగాహన కల్పించాలని, తక్కువ కాలంలో దిగుబడి వచ్చే ప్రత్యామ్నాయ పంటలు,వాతావరణ పరిస్థితులకు అనుకూలమైన పంటల సాగుపై సాంకేతిక సూచనలు అందించాలని కలెక్టర్ పేర్కొన్నారు.రైతులు వ్యవసాయ శాఖ అధికారులు సూచించే పంటల ఎంపిక, విత్తనాల వినియోగం, సాగు విధానాలను పాటిస్తూ సకాలంలో విత్తనాలు వేసుకోవాలని, ఏవైనా సందేహాలు ఉంటే సమీప వ్యవసాయ అధికారులను సంప్రదించాలని లిజిల్లా కలెక్టర్‌లి ఒక ప్రకటనలో సూచించారు.

# స్వయం ఉపాధి అవకాశాలతో ఆర్థికంగా ఎదగాలి కలెక్టర్ కోయ శ్రీహర్ష

- ప్రభుత్వం శిక్షణ, రుణాలు అందిస్తుంది..

విజయవంతం చేయాల్సిన బాధ్యత లబ్ధిదారులదే

**పెద్దపల్లి,జూలై 16(జనంసాక్షి) :**

స్వయం ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు.గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో యూనియన్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షలి పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ స్వయం ఉపాధి శిక్షణలో తొలి బ్యాచ్‌లో 1,200 మంది శిక్షణ పొందడం అభినందనీయమని తెలిపారు. తొలి బ్యాచ్ సాధించిన విజయాలు మరింత మందికి స్ఫూర్తిగా నిలిచి స్వయం ఉపాధి వైపు అడుగులు వేయడానికి దోహదపడతాయని పేర్కొన్నారు.మహిళలు తమ ప్రతిభను, నైపుణ్యాలను పరిమితం చేసుకోకుండా సృజనాత్మకంగా ఆలోచిస్తూ కొత్త అవకాశాలను అన్వేషించాలని సూచించారు. సంప్రదాయ కోర్సులకే పరిమితం కాకుండా మార్కెట్‌లో డిమాండ్ ఉన్న రంగాల్లో నైపుణ్యాలు పెంపొందించుకుని స్వయం ఉపాధి అవకాశాలను సృష్టించుకోవాలని తెలిపారు.మార్కెట్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని వ్యాపారాలు ప్రారంభించాలని, ఇద్దరు లేదా ముగ్గురు కలిసి చిన్న తరహా యూనిట్లను ఏర్పాటు చేస్తే మంచి ఫలితాలు సాధించవచ్చని కలెక్టర్ పేర్కొన్నారు.నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాల విస్తరణ కోసం తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (టాస్క్), వీ-హబ్‌తో అవసరమైన అనుసంధానాలు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. టామ్‌కామ్ ద్వారా విదేశాల్లో కూడా ఉపాధి అవకాశాలు ఉన్నాయని, ముఖ్యంగా జర్మనీ, జపాన్ దేశాల్లో నర్సులకు అధిక డిమాండ్ ఉందని తెలిపారు. ఆసక్తి ఉన్న వారికి అవసరమైన శిక్షణ అందిస్తామని వెల్లడించారు.ప్రభుత్వం తరఫున శిక్షణ, తక్కువ వడ్డీపై రుణాలు, ఇతర సహాయ సహకారాలు అందిస్తామని, అయితే వ్యాపారాన్ని విజయవంతంగా నిర్వహించాల్సిన బాధ్యత లబ్ధిదారులదేనని కలెక్టర్ స్పష్టం చేశారు. యూనిట్‌పై పూర్తి యాజమాన్య భావనతో పనిచేస్తేనే విజయవంతమైన పారిశ్రామికవేత్తలుగా ఎదగగలరని అన్నారు.స్వయం ఉపాధి ద్వారా ఆర్థిక స్వావలంబన సాధించేలా అవసరమైన నైపుణ్యాభివృద్ధి, సాంకేతిక సహాయం, ఇతర మద్దతును జిల్లా యంత్రాంగం అందిస్తుందని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో డీజీఎం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (యు బి ఐ)నట్రాజ్ ఎల్.డి.ఎం. ప్రవీణ్ కుమార్, ఏపీ డి.రవీందర్,డి.పి.ఎం.రమణ,ఆర్.శెట్టి.డైరెక్టర్ వెంకటేష్, సంబంధిత శాఖల అధికారులు, యూనియన్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ ప్రతినిధులు, శిక్షణ పొందిన అభ్యర్థులు తదితరులు ,పాల్గొన్నారు.




# సూపర్ ఎల్-నినో పరిస్థితులపై రైతులు అప్రమత్తంగా ఉండాలి కలెక్టర్ కోయ శ్రీహర్ష

- ప్రతి క్లస్టర్, రైతు వేదిక, గ్రామసభతో పాటు రైతు బృందాల స్థాయిలోనూ అవగాహన కల్పిస్తున్న వ్యవసాయ శాఖ

**పెద్దపల్లి,జూలై 16(జనంసాక్షి) :**

సూపర్ ఎల్-నినో పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు అప్రమత్తంగా ఉంటూ వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటల ప్రణాళిక రూపొందించుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సూచించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ వాతావరణ నిపుణుల సూచనల మేరకు జిల్లాలోని ప్రతి క్లస్టర్‌లో ఎల్-నినో ప్రతికూల ప్రభావాలు, పంటల వైవిధ్యీకరణపై వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.గత నెల 4వ తేదీ నుంచి నిర్వహించిన గ్రామసభల్లో రైతులకు సూపర్ ఎల్-నినో పరిస్థితులు, వాటి ప్రభావం, ప్రత్యామ్నాయ పంటల సాగు, నీటి సంరక్షణ, వాతావరణానికి అనుగుణమైన వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పించినట్లు తెలిపారు. గ్రామ సర్పంచ్‌లతో నిర్వహించిన సమావేశాల్లో కూడా ఎల్-నినో పరిస్థితులు, రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించినట్లు పేర్కొన్నారు.జిల్లాలోని ప్రతి రైతు వేదికలో క్రమం తప్పకుండా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, నేటి నుంచి చిన్న రైతు బృందాల స్థాయిలో కూడా పొలాల్లోనే ప్రత్యక్షంగా రైతులకు అవగాహన కల్పిస్తున్నామని కలెక్టర్ తెలిపారు.జిల్లాలోని అన్ని మండలాలు, క్లస్టర్లలో ఈ కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని, రైతులు వ్యవసాయ శాఖ అధికారుల సూచనలు పాటిస్తూ వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా శాస్త్రీయ పద్ధతుల్లో సాగు చేపట్టాలని కలెక్టర్ కోరారు.

# రీ-సర్వేతో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం

## కలెక్టర్ కోయ శ్రీహర్ష

**పెద్దపల్లి,జూలై 16(జనంసాక్షి) :**



భూ భారతి కింద చేపడుతున్న రీ-సర్వే ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించి, భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షలి తెలిపారు.గురువారం పెద్దపల్లి మండలం సబ్బితం గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన గ్రామ సభ లో భూభారతి - రీ-సర్వే అవగాహన సమావేశంలో లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షలి పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి పోర్టల్ ద్వారా ఇప్పటికే అనేక భూ సమస్యలు పరిష్కారమయ్యాయని తెలిపారు. భూముల విస్తీర్ణంలో తేడాలు, ఇతర భూ సంబంధిత సమస్యల పరిష్కారం కోసం రీ-సర్వే నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.రాష్ట్రంలో చివరిసారిగా 1937లో భూ సర్వే జరిగిందని, ప్రస్తుతం ప్రభుత్వం అన్ని గ్రామాల్లో సమగ్ర రీ-సర్వే నిర్వహించాలని ఆదేశించిందని తెలిపారు.పెద్దపల్లి జిల్లాలో మొత్తం 190 రెవెన్యూ గ్రామాలు ఉండగా, మొదటి దశలో 70 గ్రామాలను రీ-సర్వే కోసం ఎంపిక చేసినట్లు , అందులో సబ్బితం గ్రామం కూడా ఒకటని పేర్కొన్నారు.రీ-సర్వేలో భాగంగా ముందుగా గ్రామ సరిహద్దులను నిర్ధారించి, అనంతరం ఇళ్లు, ప్రభుత్వ ఆస్తులు, వ్యవసాయ భూములను ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో సర్వే చేస్తామని తెలిపారు. సర్వే ప్రక్రియను ఆధునిక యంత్రాల సహాయంతో పూర్తి స్థాయిలో నిర్వహిస్తామని వెల్లడించారు.సర్వే అనంతరం గ్రామాల్లో భూ వివరాలను ప్రకటించి ప్రజలకు 21 రోజుల గడువు ఇస్తామని, అభ్యంతరాలు స్వీకరించి పరిష్కరించిన తర్వాత వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసి భూధార్ కార్డులు జారీ చేస్తామని కలెక్టర్ తెలిపారు.పైలెట్ ప్రాజెక్టు కింద రాష్ట్రంలోని ఐదు గ్రామాల్లో నిర్వహించిన రీ-సర్వే ద్వారా 99 శాతం సమస్యలు పరిష్కారమయ్యాయని తెలిపారు. గ్రామాల్లో రీ-సర్వే జరుగుతున్న సమయంలో ప్రజలు అందుబాటులో ఉంటూ అధికారులకు పూర్తి సహకారం అందించాలని కోరారు.రోజుకు సుమారు 40 నుంచి 50 ఎకరాల వరకు సర్వే నిర్వహిస్తామని, ఏ భూములను సర్వే చేయనున్నారనే సమాచారాన్ని ముందుగానే అందిస్తామని, సంబంధిత రైతులు నిర్దేశిత సమయంలో తమ భూముల వద్ద అందుబాటులో ఉండాలని సూచించారు.రీ-సర్వే ద్వారా రూపొందించే భూ వివరాలు రాబోయే 60 నుంచి 70 సంవత్సరాల వరకు ఉపయోగపడేలా ఉంటాయని కలెక్టర్ తెలిపారు. ఆధార్ తరహాలో భూధార్ కార్డుల జారీకి ఈ రీ-సర్వే కీలకమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రాజయ్య, సర్పంచ్ నూనె సరోజన, సర్వేయర్ లు,రెవెన్యూ అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# బీసీలకు పెద్దపీట వేసిన తెలంగాణ రక్షణ సేన

## -పెద్దపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా సలేంద్ర కొమరయ్య నియామకం

పెద్దపల్లి,జూలై 16(జనంసాక్షి) :




దశాబ్దాలుగా రాజకీయాల్లో ఉన్న పార్టీలు బీసీలను కేవలం ఓటు బ్యాంకుగా వాడుకున్నాయే తప్ప,వారికి తగిన రాజకీయ ప్రాధాన్యత కల్పించడంలో విఫలమయ్యాయని తెలంగాణ రక్షణ సేన జిల్లా నాయకులు బొంగోని శంకర్ గౌడ్,ఉస్తేం శ్రీనివాస్ ముదిరాజ్ విమర్శించారు.ఈ నేపథ్యంలో తెలంగాణ రక్షణ సేన వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తాజాగా ప్రకటించిన 23 నియోజకవర్గాల ఇన్‌చార్జ్‌ల జాబితాలో 12 స్థానాలను బీసీలకు కేటాయించడం చారిత్రాత్మకమని వారు కొనియాడారు.గురువారం పెద్దపల్లి ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పార్టీ జిల్లా నాయకులు బొంగోని శంకర్ గౌడ్,ఉస్తేం శ్రీనివాస్ ముదిరాజ్ మాట్లాడుతూ పెద్దపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా ఉద్యమకారుడు,బీసీ బిడ్డ సలేంద్ర కొమరయ్యను నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.2001 నుండి తెలంగాణ రాష్ట్ర సాధనలో అలుపెరుగని పోరాటం చేసిన కొమరయ్యకు సరైన గుర్తింపు దక్కడం బీసీ సమాజమంతా గర్వించదగిన విషయమని,పార్టీ అధినేత్రి కవిత తీసుకున్న ఈ నిర్ణయం అణగారిన వర్గాలకు గొప్ప రాజకీయ భరోసానిచ్చిందని పేర్కొన్నారు.పార్టీ ఆవిర్భావం నుండి కవిత అనుసరిస్తున్న పాంచజన్యం ఎజెండాలో భాగంగా, కులమతాలకు అతీతంగా బీసీ రాజ్యాధికారమే లక్ష్యంగా పార్టీని ముందుకు తీసుకెళ్తున్నారని వారు వివరించారు.ఈ సందర్భంగా సింగరేణి కార్మికులకు సంబంధించిన కీలక అంశాన్ని నాయకులు ప్రస్తావించారు.సింగరేణి ఏరియాలో గత మూడున్నరేళ్లుగా నిలిచిపోయిన డిపెండెంట్ ఉద్యోగాల భర్తీ కోసం ఈ నెల 20న నిరాహార దీక్ష చేస్తానని కవిత ప్రకటించగానే,ప్రభుత్వం దిగివచ్చి జులై 17,18న మెడికల్ బోర్డును ఏర్పాటు చేస్తామని ప్రకటించడం పార్టీ సాధించిన తొలి విజయమని వారు అభివర్ణించారు.రాబోయే రోజుల్లో పార్టీ అధినేత్రి కవిత మార్గదర్శకత్వంలో బీసీలందరినీ ఏకం చేసి,పెద్దపల్లి గడ్డపై తెలంగాణ రక్షణ సేనను మరింత బలోపేతం చేస్తామని వారు స్పష్టం చేశారు.పార్టీ కోసం అంకితభావంతో పనిచేస్తామని,బీసీల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతామని పేర్కొన్నారు.ఈ చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నందుకు కవితకు బీసీ బిడ్డలందరి తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సమావేశంలో తెలంగాణ రక్షణ సేన జిల్లా నాయకులు కల్వల తిరుపతి,చిలుక ఆనంద్,మల్యాల కరుణాకర్,గుర్రం శ్రీనివాస్,ఓదెల మండల నాయకులు నల్లగొండ స్వామి గౌడ్,సుల్తానాబాద్ నాయకులు,పలువురు పార్టీ కార్యకర్తలు మరియు బీసీ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# దేవక్కపేట్ అటవీ ప్రాంతంలో 09 నాటు తుపాకులు స్వాధీనం

## 09 మంది నిందితుల అరెస్టు




**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి జూలై 16: జనం సాక్షి** నిజామాబాద్ కమిషనర్ ఆఫ్ పోలీస్ పి.సాయి చైతన్య ఆదేశాల మేరకు, సి సీస్ ఎస్, భీమ్‌గల్ పోలీస్ లు సంయుక్తంగా జరిపిన ఆపరేషన్ లో భీంగల్ పరిధిలోని దేవక్కపేట్ గ్రామ శివారులో 16 తేదీన తెల్లవారుజామున నమ్మదగిన సమాచారం మేరకు అటవీ ప్రాంతం లో అనుమనస్పదంగా సంచరిస్తున్న కొందరు వ్యక్తులని పట్టుకొని వారిని తనిఖీ చేయగా వారి వద్ద మొత్తం 09 నాటు తుపాకులు లభించాయి. అట్టి ఆయుధాలకు ఎలాంటి చట్టబద్ధమైన లైసెన్సులు లేకపోవడం వలన వాటిని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి 09 మంది నిందితులని, అట్టి ఆయుధాలని రిపేర్ చేసిన మరొక నిందితుడు రాజు ని కూడా అరెస్ట్ చేసి రేమండ్ నిమిత్తం కోర్టు లో హాజరు పర్చనయినది. ప్రాథమిక విచారణలో నిందితులు అడవి జంతువులు ఇతర వన్యప్రాణులను వేటాడేందుకు వాటిని ఉపయోగించేవారని, ఇటీవల దేవక్కపేట్ అటవీ ప్రాంతంలో చిరుతపులి మృతి చెందిన ఘటన అనంతరం పోలీసులు అటవీ శాఖ అధికారులు విస్తృత తనిఖీలు నిర్వహిస్తున్న నేపథ్యంలో తమ వద్ద ఉన్న లైసెన్స్ లేని నాటు తుపాకులను అడవిలో దాచిపెట్టేందుకు తీసుకెళ్తుండగా పోలీసులకు చిక్కినట్లు విచారణలో వెల్లడించారు.నేరం సంఖ్య మరియు విభాగము : 130/2026 జ/బవఞ 5 తీ/లి 25 (1) (జీ) ంతీఎబ యాక్ట్‌అరెస్టు చేసిన నిందితుల వివరాలు భూక్యా రఘుపతి, ా/నీ శంకర్, వయస్సు: 30 సంవత్సరాలు, దేవక్కపేట్ గ్రామం,కార్ల అంజయ్య, ా/నీ ఇస్తారి, వయస్సు: 30 సంవత్సరాలు, దేవక్కపేట్ గ్రామం,ముదావత్ తిరుపతి, ా/నీ గోవింద్, వయస్సు: 40 సంవత్సరాలు, కరేపల్లి గ్రామం,భూక్యా చందర్, ా/నీ శంకర్, వయస్సు: 35 సంవత్సరాలు, దేవక్కపేట్ గ్రామం,ముఠ్రి గంగ నర్సయ్య, ా/నీ గంగయ్య, వయస్సు: 35 సంవత్సరాలు, దేవక్కపేట్ గ్రామం.అనిమేని లింబాద్రి, ా/నీ గంగారాం, వయస్సు: 60 సంవత్సరాలు, ఆదర్శ్‌నగర్, భీమ్‌గల్, మాలావత్ కుంభ, ా/నీ కేవల్య, వయస్సు: 40 సంవత్సరాలు, తల్లపల్లి గ్రామం,బానావత్ గంగారెడ్డి, ా/నీ రాములు, వయస్సు: 35 సంవత్సరాలు, దేవక్కపేట్ గ్రామం,మాలావత్ ధారి సింగ్, ా/నీ హరిలాల్, వయస్సు: 40 సంవత్సరాలు, దేవక్కపేట్ గ్రామం,అకునూర్ రాజు, ా/నీ చెన్నయ్య, వయస్సు: 48 సంవత్సరాలు, దేవక్కపేట్ గ్రామంకు చెందినవారు వారి వద్ద నుండి 09 నాటు తుపాకులు స్వాధీనం చేసుకున్నారు.ఇట్టి ఆపరేషన్ ను సి.పి పి.సాయి చైతన్య ఆద్వర్యం లో సి.సి.యస్ ఏ.సి.పి పి. శ్రీశైలం , ఆర్మూర్ ఏ.సి.పి జె.వేంకటేశ్వర రెడ్డి , సి ఐ లు సురేష్ , పి సత్యనారాయణ గౌడ్ , సాయినాథ్, యస్. ఐ సి హెచ్ తిరుపతి మరియు సి.సి.యస్, భీంగల్ పోలీస్ స్టేషన్ సిబ్బంది త్వరితగతిన కేసును చేదించినందుకు సి.పి అభినందించినారు. ప్రజలకు విజ్ఞప్తిలైసెన్స్ లేకుండా ఎలాంటి ఆయుధాలను కలిగి ఉండటం, వాటిని ఉపయోగించడం, దాచిపెట్టడం లేదా తరలించడం చట్టరీత్యా నేరం. ఇటువంటి అక్రమ ఆయుధాల గురించి సమాచారం తెలిసిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు తెలియజేయాలని భీమ్‌గల్ పోలీసులు ప్రజలను కోరుతున్నామన్నారు.






## కేజీబీవీ, భవిత కేంద్రాలను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి

## అధికారులతో ప్రభుత్వ సలహాదారు, కలెక్టర్ సమీక్ష

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి జూలై 16: జనం సాక్షి ప్రత్యేక అవసరాలు గల పిల్లల కోసం ఉద్దేశించిన భవిత సెంటర్ ల నిర్మాణాలు, మరమ్మతు పనులను, కస్తూర్బా విద్యాలయాల నిర్మాణ పనులను వేగంగా పూర్తి చేయించాలని ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి, కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. త్వరితగతిన అన్ని కేంద్రాలు అందుబాటులోకి వచ్చేలా కృషి చేయాలని అన్నారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో గురువారం భవిత సెంటర్లు, కేజీబీవీ నిర్మాణాలు, పీఎంశ్రీ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల మెరుగుదల పనులపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.బుద్ధిమాంద్యం, మానసిక రుగ్మత వంటివి కలిగి ఉన్న పిల్లలు కూడా సాధారణ విద్యార్థులతో కలిసి చదువుకోవాలనే ఉదాత్తమమైన ఆశయంతో ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లల కోసం ప్రభుత్వం భవిత కేంద్రాలను మంజూరు చేసిందని గుర్తు చేశారు. అదేవిధంగా కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల నిర్మాణ పనులను వేగంగా పూర్తి చేయించాలని సూచించారు. నందిపేటలో చివరి దశలో ఉన్న పనులను తక్షణమే పూర్తి చేయించాలని అన్నారు. పీఎంశ్రీ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల మెరుగుదల కోసం చేపట్టిన పనులలో తీవ్ర జాప్యం జరుగుతోందని, వెంటనే పనులు పూర్తి చేసి అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు.జిల్లాలో ఎక్కడ కూడా తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అవసరమైన చోట మరమ్మతులు చేపట్టాలని, పైప్ లైన్ లీకేజీలు లేకుండా, తాగునీరు కలుషితం కాకుండా చూసుకోవాలని అన్నారు. ప్రతి నివాస ప్రాంతంలో చివరి వరకు తాగునీరు సరఫరా జరిగేలా పకడ్బందీ పర్యవేక్షణ చేయాలని సూచించారు. సమీక్షా సమావేశంలో అదనపు కలెక్టర్ వి.భుజంగరావు, రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్, నుడా చైర్మన్ కేశ వేణు, జిల్లా విద్యా శాఖ అధికారి పి.అశోక్, ఇంజినీరింగ్ విభాగం ఈ.ఈ రవీందర్, ఏ.ఈ ఉదయ్ కుమార్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## పిట్లం బాలికల పాఠశాల శానిటరీ ప్యాడ్స్, మిషన్ పంపీణీ సేవ్ ది గర్ల్ చైల్డ్ ఆధ్వర్యంలో నిర్వహణ



**పిట్లం జూలై 16 (జనంసాక్షి)** సమాజంలో ఉన్నతమైన ఆలోచనలు పుట్టిన గడ్డకు సేవ చేసే గుణం కొందరికే సాధ్యమని సేవ్ ది గర్ల్ చైల్డ్ సభ్యులు రాజేంద్ర, నవాబ్ సుదర్శన్ గౌడ్ అన్నారు. గురువారం చంచల్ గూడ జైలు సూపరిండెంటెంట్ శివకుమార్ గౌడ్ ఆధ్వర్యంలో పనిచేస్తున్న సేవ్ ది గర్ల్ చైల్డ్ బృందం పిట్లం బాలికల పాఠశాలను సందర్శించారు. శివకుమార్ గౌడ్ స్వంత గ్రామమైనా పిట్లం బాలికల పాఠశాలను దత్తత తీసుకొని పాఠశాలను అనేక రకాలుగా అభివృద్ధి చేస్తున్నారు. అందులో భాగంగా గురువారం బాలికలకు శానిటరీ ప్యాడ్స్, ఇన్సీనారేటల్ మిషన్ అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ పుట్టిన గడ్డకు సేవ చేసే అదృష్టం కొంతమందికే ఉంటుందని అందులో చంచల్ గూడ జైలు ఎస్పీ శివకుమార్ గౌడ్ ముందు వరుసలో ఉంటారని తెలిపారు. అలాంటి వారిని విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకొని గొప్పగా ఎదగాలన్నారు. త్వరలో పాఠశాలకు కంప్యూటర్ అందజేసి, కంప్యూటర్ ల్యాబ్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. మండలంలోని పదవ తరగతి టాపర్లుగా నిలిచిన బాలికలకు స్కాలర్ షిప్ సంస్థ నుంచి ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు స్వప్న, గీతా రెడ్డి, ప్రదీప్ రెడ్డి, వంశీకృష్ణ, బాలరాజు, రంజిత్, సాయి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బైర్నేనీ రమణారావు, ఉపాధ్యాయులు హన్మ గౌడ్, రాజు, టీచర్లు జరీనా, సంధ్యారాణి, ప్రియాంక, స్నేహ, అనిత తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు యుడైస్ లో హాజరు శాతాన్ని పెంచాలి



**పిట్లం జూలై 16 (జనం సాక్షి)** పిట్లం మండల కేంద్రంలోని మండల విద్యా వనరుల కేంద్రంలో యుబిడైస్ లో ఎన్రోల్మెంట్ టార్గెట్ పూర్తికాని పాఠశాల ప్రధానోపాధ్యాయులతో సమావేశం నిర్వహించినట్లు మండల విద్యాశాఖ అధికారి దేవి సింగ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఏడాదిలో నమోదు అవుతున్న సంఖ్య కంటే పది శాతం సంఖ్య పెంచేలా చూడాలని సూచించారు. ఎఫ్ఎల్ఎన్ బేస్ లైన్ టెస్ట్ ఆన్లైన్లో టెస్ట్ నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# నిజామాబాద్ జిల్లా నిజామాబాద్ డివిజన్ పరిధిలో చిరుతపులి వేట కేసును ఛేదించిన అటవీశాఖ



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి జూలై 16: జనంసాక్షి** నిజామాబాద్ జిల్లా, నిజామాబాద్ అటవీ డివిజన్ పరిధిలోని ఇందల్వాయి అటవీ క్షేత్రం, ఆమ్సన్‌పల్లి బీట్, కంపార్ట్‌మెంట్ నెం. 416లో సుమారు మూడు నుండి ఐదు నెలల క్రితం జరిగిన చిరుతపులి వేట ఘటనను అటవీశాఖ అధికారులు విజయవంతంగా ఛేదించారు.విశ్వసనీయ సమాచారం మేరకు అటవీశాఖ అధికారులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి, అక్కడ లభించిన ఆధారాలు, సాంకేతిక సమాచారాన్ని విశ్లేషించి, విస్తృత స్థాయిలో దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో అడవి పందుల వేట కోసం ఏర్పాటు చేసిన ఉచ్చులో ఒక చిరుతపులి చిక్కుకోగా, అనంతరం కొందరు వ్యక్తులు దానిని కర్రలతో కొట్టి చంపినట్లు వెల్లడైంది.అనంతరం నిందితులు చిరుతపులి మృతదేహాన్ని ధర్పల్లి గ్రామ శివారులోని ఒక మామిడి తోటకు తరలించి, దాని చర్మాన్ని ఒలిచి, నాలుగు పంజాలను వేరు చేసి, మిగిలిన శరీర భాగాలను సమీపంలోని బావిలో పడవేసినట్లు దర్యాప్తులో వెల్లడైంది. అటవీశాఖ అధికారులు బావిలో నుంచి కుళ్లిపోయిన చిరుతపులి చర్మాన్ని స్వాధీనం చేసుకుని పశువైద్యాధికారి ద్వారా పరీక్షించగా అది చిరుతపులి చర్మమేనని నిర్ధారణ అయింది.దర్యాప్తు సందర్భంగా వేటకు ఉపయోగించిన ఉచ్చులు, వేట సామగ్రి, చిరుతపులి గోర్లు మరియు ఇతర కీలక ఆధారాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో ముగ్గురు నిందితులను అరెస్టు చేయగా, మరో నిందితుడు మరియు ఇతర ప్రమేయం ఉన్న వ్యక్తుల కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి.ఈ ఘటనకు సంబంధించి వన్యప్రాణి (సంరక్షణ) చట్టం, 1972 (సవరణ?2022) మరియు తెలంగాణ అటవీ చట్టం, 1967లోని సంబంధిత నిబంధనల ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగుతోంది. నిందితులను న్యాయస్థానంలో హాజరుపరచి రిమాండ్‌కు తరలించడం జరిగింది.నిజామాబాద్ జిల్లా, నిజామాబాద్ అటవీ డివిజన్‌లో వన్యప్రాణుల సంరక్షణకు అటవీశాఖ అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది. వన్యప్రాణులను వేటాడడం, వాటి అవయవాలను అక్రమంగా స్వాధీనం చేసుకోవడం, విక్రయించడం లేదా రవాణా చేయడం తీవ్రమైన శిక్షార్హమైన నేరమని ప్రజలకు విజ్ఞప్తి చేస్తోంది. ఇలాంటి అక్రమ కార్యకలాపాలపై సమాచారం తెలిసిన వెంటనే సమీప అటవీ అధికారులకు తెలియజేసి వన్యప్రాణుల సంరక్షణలో భాగస్వాములు కావాలని కోరారు.



## అంత్యక్రియలకు అయ్యప్ప పౌండేషన్ సహాయం

**ఆర్మూర్,జూలై 16(జనంసాక్షి):**
చిన్ననాటి మిత్రుడి అంత్యక్రియలకు అయ్యప్ప పౌండేషన్ చైర్మన్ అయ్యప్ప శ్రీనివాస్ ఆర్థిక సహాయం అందించి దాతృత్వాన్ని చాటారు. ఆర్మూర్ పట్టణంలో అయ్యప్ప పౌండేషన్ చైర్మన్ అయ్యప్ప శ్రీనివాస్ చిన్ననాటి మిత్రుడు,క్లాస్ మెట్ మంగళి కృష్ణ కాసేపటి క్రితం స్వర్గస్తులైనారు. విషయం తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి అయ్యప్ప శ్రీనివాస్ పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అంత్యక్రియల కొరకు ఫౌండేషన్ తరపున వారి కుటుంబానికి రూ.10 వేల ఆర్థిక సహాయం అందజేసి అంత్యక్రియల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సభ్యులు సుధాకర్, ప్రవీణ్, రవి,నారాయణ,మణిదీప్,గంగసింగ్,సన్నీ తదితరులు పాల్గొన్నారు.

# సీసీటీఎన్ఎస్ 2.0పై జిల్లా పోలీస్ రైటర్లకు ప్రత్యేక శిక్షణ

**కేసుల విచారణలో నాణ్యతకు ప్రాధాన్యం - బాధితులకు వేగవంతమైన, పారదర్శక సేవలు అందించాలి: జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర**

**కామారెడ్డి ప్రతినిధి జూలై 16 (జనంసాక్షి)**
జిల్లాలోని పోలీస్ స్టేషన్లలో విధులు నిర్వహిస్తున్న పోలీస్ రైటర్లకు సీసీటీఎన్ఎస్ (అతీతిఎవ జీనిట అతీతిఎతినిజీశ్రీ ుతీజీఝనితినిణ ఔవబిలినీతీని డ ూఎబబివవఎబ) 2.0 వ్యవస్థపై ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర ముఖ్య అతిథిగా హాజరై శిక్షణను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, సీసీటీఎన్ఎస్ 2.0 వ్యవస్థ ద్వారా కేసుల నమోదు, దర్యాప్తు, నిందితుల వివరాల నిర్వహణ, డిజిటల్ రికార్డుల భద్రపరచడం వంటి ప్రక్రియలు మరింత సమర్థవంతంగా నిర్వహించవచ్చున్నారు. ప్రతి పోలీస్ రైటర్ ఈ సాఫ్ట్‌వేర్‌పై పూర్తి అవగాహన పెంపొందించుకుని, నమోదు చేసే వివరాల్లో ఎలాంటి పొర పాట్లు లేకుండా అత్యంత జాగ్రత్తతో పనిచేయాలని సూచించారు. కేసుల విచారణలో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రతి కేసును చట్టపరమైన నిబంధనలకు అనుగుణంగా






పకడ్బందీగా నమోదు చేసి దర్యాప్తు చేపట్టాలని ఎస్పీ ఆదేశించారు. బాధితులకు వేగవంతమైన, పారదర్శకమైన సేవలు అందించడం పోలీసు శాఖ ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థంగా వినియోగించడం ద్వారా పోలీసు సేవల సామర్థ్యం పెరుగుతుందని, ప్రజల్లో పోలీసులపై విశ్వాసం మరింత బలపడు తుందని ఎస్పీ తెలిపారు. పోలీస్ సిబ్బంది తమ విధుల్లో నైపుణ్యాన్ని పెంపొందించుకోవడంతో పాటు ప్రజలకు స్నేహపూర్వకంగా, బాధ్యతాయుతంగా సేవలు అందించాలని సూచించారు. ఈ శిక్షణలో సీసీటీఎన్ఎస్ 2.0 లోని నూతన ఫీచర్లు, కేసుల నమోదు విధానం, డేటా ఎంట్రీ ప్రమాణాలు, డిజిటల్ రికార్డుల నిర్వహణ, సాంకేతిక సమస్యల పరిష్కారం వంటి అంశాలపై నిపుణులు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి రూరల్ ఇన్స్పెక్టర్ శ్రీధర్ గౌడ్ జిల్లా పోలీసు అధికారులు, శిక్షణాధికారులు, జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్లకు చెందిన పోలీస్ రైటర్లు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియను పరిశీలించిన తహశీల్దార్

**పెద్ద కొడప్గల్ జూలై 16 (జనంసాక్షి):**
పెద్ద కొడప్గల్ మండలంలోని కాటేపల్లి గ్రామంలో కొనసాగుతున్న ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను గురువారం తహశీల్దార్ రాజశేఖర్ పరిశీలించారు. వెంట వెంటనే ఎన్యూమరేషన్ పత్రాలను డిజిటలైజేషన్ చేయాలని, సమస్యలు వస్తే తమ దృష్టికి తీసుకురావాలని బూత్ స్థాయి అధికారులకు సూచించారు. గతంలో ఓటు వేసిన కానీ ప్రస్తుతం ఎన్యూమరేషన్ పత్రం రాలేదని తహశీల్దార్‌కు గ్రామస్తుడు తెలుపగా ఫామ్ 6 నింపి ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బూత్ స్థాయి అధికారులు ప్రదీప్, రాములు, సిబ్బంది పాల్గొన్నారు.





## ఎమ్మెల్యే మదన్ మోహన్ గారి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన దగ్గి గ్రామ ఉపసర్పంచ్

**కామారెడ్డి ప్రతినిధి జులై 16 (జనం సాక్షి)**
దగ్గి గ్రామ ఉపసర్పంచ్ తిరుపతిఎమ్మెల్యే మదన్ మోహన్ గారి నాయకత్వంపై విశ్వాసం వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆయనకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఎమ్మెల్యే మదన్ మోహన్ గారి నాయకత్వంలో ఎల్లారెడ్డి నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై, కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలపై నమ్మకం కలిగి ఉపసర్పంచ్ తిరుపతి కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్న నాయకుల సంఖ్య రోజురోజుకు పెరుగుతోందని ఎమ్మెల్యే తెలిపారు. పార్టీలో చేరిన ఉపసర్పంచ్ తిరుపతికి ఎమ్మెల్యే మదన్ మోహన్ గారు శు భాకాంక్షలు తెలియజేస్తూ, గ్రామ అభివృద్ధికి, పార్టీ బలోపేతానికి కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు.

## జిల్లా కలెక్టర్‌ను కలిసి నియోజకవర్గ అత్యవసర సమస్యల పరిష్కారానికి వినతిపత్రం అందజేసిన ఎమ్మెల్యే మదన్ మోహన్

**కామారెడ్డి ప్రతినిధి జులై 16 (జనంసాక్షి)**
ఎల్లారెడ్డి నియోజకవర్గ ప్రజలకు సంబంధించిన పలు అత్యవసర సమస్యల పరిష్కారం కోసం ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ గారునేడు కామారెడ్డి జిల్లా కలెక్టర్‌ను కలిసి అధికారిక వినతిపత్రం సమర్పించారు. రైతులు, గిరిజనులు, గ్రామ పంచాయతీలు, తాగునీరు, మౌలిక వసతులు వంటి ప్రజలకు అత్యంత అవసరమైన అంశాలపై తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. వినతిపత్రంలో ప్రధానంగా నాగిరెడ్డిపేట మండలం పోచారం గ్రామం సర్వే నెం. 268, మల్తుమ్మెద గ్రామం సర్వే నెం. 834, 838 భూములకు సంబంధించిన రైతులకు ఇప్పటివరకు పట్టా పాస్ పుస్తకాలు అందలేదని, పెండింగ్‌లో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించి రైతులకు న్యాయం చేయాలని కోరారు. అలాగే గండివేట్ తండా, హేమ్లా నాయక్ తండా, వెంకటాపూర్ తండా, తో పాటు నియోజకవర్గంలోని పలు గిరిజన గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు అటవీ శాఖ అధికారులు అటవీ భూముల పేరుతో అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారని, సంబంధిత భూములపై సమగ్ర పరిశీలన చేపట్టి అర్హులైన లబ్ధిదారులకు భూములను కేటాయించి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి మార్గం సుగమం చేయాలని విజ్ఞప్తి చేశారు. గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో మరుగుదొడ్ల సౌకర్యం లేకపోవడంతో, ముఖ్యంగా మహిళా గ్రామ పంచాయతీ సిబ్బంది తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రతి గ్రామ పంచాయతీ



కార్యాలయంలో అత్యవసరంగా మరుగుదొడ్ల నిర్మాణానికి చర్యలు చేపట్టాలని కోరారు.
వ్యవసాయ ఉత్పత్తుల నిల్వ సౌకర్యాలను మెరుగుపర్చేందుకు,ప్రతి మండలంలో 10 ఎకరాల ప్రభుత్వ భూమిని కేటాయించి గోదాముల నిర్మాణానికి అవకాశం కల్పించాలని,అలాగే నాగిరెడ్డిపేట మండలంలో సమీకృత మండల కార్యాలయ సముదాయం నిర్మాణం కోసం 20 ఎకరాల ప్రభుత్వ భూమి,మినీ స్టేడియం నిర్మాణం కోసం 5 ఎకరాల భూమిని కేటాయించాలని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. వర్షాభావ పరిస్థితుల్లో నియోజకవర్గంలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో తాగునీటి నిర్వహణ చేపట్టాలని, అలాగే బొల్లారం గ్రామంలోని రాము తండా నుండి లింగోజిపల్లి పోచమ్మ ఆలయం వరకు మెటల్ రోడ్డు నిర్మాణానికి పెండింగ్‌లో ఉన్న అటవీ అనుమతులను త్వరితగతిన మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలనిఎమ్మెల్యే మదన్ మోహన్ గారు జిల్లా కలెక్టర్‌ను కోరారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే సమర్పించిన వినతిపత్రంలోని ప్రతి అంశాన్ని జిల్లా కలెక్టర్ సానుకూలంగా పరిశీలించారు. సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసి అవసరమైన చర్యలను వెంటనే ప్రారంభించి, కొద్ది రోజుల్లోనే సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హామీ ఇచ్చారు.



## సబ్ రిజిస్టర్ కార్యాలయ భవన నిర్మాణానికి స్థల పరిశీలన

**భీంగల్ టౌన్ ,జులై 16 (జనంసాక్షి)**
భీంగల్ పట్టణంలో సబ్ రిజిస్టర్ కార్యాలయ(రాఖీూ) భవన నిర్మాణానికి తహశిల్దార్ కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో సంబంధిత అధికారకారులు అలాగే మండల కాంగ్రెస్ నాయకులతో ప్రతిపాధిత సొంత స్థలాన్ని పరిశీలించారు. భవన నిర్మాణానికి కావలసిన అవసరాలను దృష్టిలో ఉంచుకొని స్థల విస్తీర్ణం, రవాణా సౌకర్యంను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. భీంగల్ ప్రజలకు మెరుగైన రిజిస్ట్రేషన్ సేవలు అందించేందుకు సొంత సబ్ రిజిస్ట్రేషన్ భవన కార్యాలయం అవసరం అని తహశిల్దార్ కిరణ్ కుమార్ తెలిపారు.
ఈ స్థల పరిశీలన కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ కన్నె సురేందర్, మున్సిపల్ వైస్ చైర్మన్ జెజె నర్సయ్య,కౌన్సిలర్ సందీప్,రెవెన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యవంతమైన గ్రామాలు

**- ఎండ్రియాల్ గ్రామాన్ని సందర్శించిన తాడ్వాయి ఎంపీడీవో భరత్ కుమార్**

**- విద్యార్థులకు ఉన్నత లక్ష్యాలపై అవగాహన**

**కామారెడ్డి, ప్రతినిధి జూలై 15 ( జనంసాక్షి)** గ్రామాల అభివృద్ధికి పరిశుభ్రమైన పరిసరాలు ఎంతో కీలకమని, ప్రతి ఒక్కరూ పరిశుభ్రతను తమ బాధ్యతగా భావించి పాటించాలని తాడ్వాయి ఎంపీడీవో భరత్ కుమార్ పిలుపునిచ్చారు. గురువారం తాడ్వాయి మండలంలోని ఎండ్రియాల్ గ్రామాన్ని సందర్శించిన ఆయన గ్రామంలో ఏర్పాటు చేసిన కంపోస్ట్ షెడ్డును పరిశీలించి నిర్వహణ తీరును సమీక్షించారు. వ్యర్థాలను శాస్త్రీయంగా నిర్వహించి పరిశుభ్రమైన వాతావరణాన్ని కల్పించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. అనంతరం గ్రామంలోని ప్రీ-ప్రైమరీ పాఠశాల, ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి విద్యార్థులతో ఆప్యాయంగా మాట్లాడారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోవాలని, భవిష్యత్తులో





కలెక్టర్లు, ఐఏఎస్ అధికారులు వంటి ఉన్నత పదవులను అధిరోహించి సమాజానికి సేవ చేయాలని ప్రోత్సహించారు. పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన ఇంకుడు గుంతను పరిశీలించిన ఎంపీడీవో, వర్షపు నీటి సంరక్షణకు ఇటువంటి చర్యలు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. దాని నిర్వహణను మరింత మెరుగుపర్చాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో సవితారెడ్డి, ఎంఈవో రామస్వామి, గ్రామ సర్పంచ్, గ్రామ కార్యదర్శి, సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. గ్రామ పరిశుభ్రత, విద్యాభివృద్ధి, పర్యావరణ పరిరక్షణపై ఎంపీడీవో చేసిన సూచనలు గ్రామస్తులను చైతన్యపరిచాయి.



## బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ పర్యటన

**భీంగల్ టౌన్,జులై 16(జనం సాక్షి)** బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ భీంగల్ మండల కేంద్రంలో గురువారం పర్యటించారు. నిన్న జరిగిన వేముల ప్రశాంత్ రెడ్డి నిరాహార దీక్ష కార్యక్రమాన్ని ఉద్దేశిస్తు వేముల ప్రశాంత్ రెడ్డి బాల్కొండ నియోజకవర్గ శాశనసభ్యుడు అని మర్చిపోయి,భీంగల్ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. 2022 జూన్18న రూ. 35 కోట్ల అంచన వ్యయంతో 10 పడకల ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేస్తామని శంకుస్థాపన చేసి నిధులు విడుదల చేయకుండ అప్పటి ప్రభుత్వం జాప్యం చేసిందని తెలిపారు. అలాగే కరువు కష్ట కాలంలో రైతులను మీ స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం రెచ్చగొట్టొద్దని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సర్పంచులు, పార్టీ నాయకులు, యువజన కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాన్సువాడ డివిజన్‌లో శారీరక దివ్యాంగుల కోసం ప్రత్యేక UDID(సదరం) క్యాంపు

**కామారెడ్డి ప్రతినిధి జులై 16 (జనం సాక్షి)** గౌరవనీయ బాన్సువాడ శాసనసభ్యులు శ్రీ పోచారం శ్రీనివాస్ రెడ్డి గారు, జిల్లా పోలీసు సూపరింటెండెంట్ (ూఖ) గారు సంయుక్తంగా 12-07-2026 (ఆదివారం) నాడు బాన్సువాడ డివిజన్‌కు చెందిన శారీరక దివ్యాంగుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన ప్రత్యేక జఆఎఆ (సదరం) క్యాంపును ప్రారంభించారు. జిల్లా కేంద్రానికి వెళ్లాల్సిన అవసరం లేకుండా బాన్సువాడ డివిజన్ పరిధిలోని శారీరక దివ్యాంగులకు స్థానికంగానే జఆఎఆ (సదరం) సేవలు అందించాలనే ఉద్దేశంతో ఈ ప్రత్యేక క్యాంపు ఏర్పాటు చేయబడింది. ఈ రోజు నిర్వహించిన ట్రయల్ రన్ విజయవంతంగా పూర్తయింది. ట్రయల్ రన్ సందర్భంగా దివ్యాంగుల నమోదు, వైద్య మూల్యాంకనం మరియు ఇతర ప్రక్రియలు సజావుగా నిర్వహించబడ్డాయి.

ఈ ప్రత్యేక జఆఎఆ (సదరం) క్యాంపులు ప్రతి నెలలో రెండుసార్లు బాన్సువాడ డివిజన్‌లో నిర్వహించబడనున్నాయి. దీని ద్వారా శారీరక దివ్యాంగులు తమ ప్రాంతంలోనే సులభంగా సేవలను పొందే అవకాశం కలుగుతుంది. ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన గౌరవనీయ బాన్సువాడ శాసనసభ్యులు శ్రీ పోచారం శ్రీనివాస్ రెడ్డి గారికి, గౌరవనీయ జిల్లా కలెక్టర్ గారికి, గౌరవనీయ జిల్లా పోలీసు సూపరింటెండెంట్ గారికి, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి వైద్య బృందం మరియు సంబంధిత శాఖల అధికారులకు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ (ఆఖీఆం), కామారెడ్డి జిల్లా తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేయడమైనది.

# కామారెడ్డి జిల్లాలో ఐదుగురు ఎస్సైల బదిలీ

**ఎస్పీ రాజేష్ చంద్ర ఉత్తర్వులు జారీ**

**కామారెడ్డి, ప్రతినిధిజూలై 16 (జనంసాక్షి)** కామారెడ్డి జిల్లా పోలీసు శాఖలో పరిపాలనా అవసరాల దృష్ట్యా ఐదుగురు సబ్ ఇన్‌స్పెక్టర్లను (ఎస్సైలు) బదిలీ చేస్తూ జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లాలోని పలు పోలీస్ స్టేషన్లలో విధులు నిర్వహిస్తున్న అధికారులను కొత్త స్థానాలకు నియమిస్తూ ఈ బదిలీలు చేపట్టారు. భిక్కనూర్ ఎస్సై ఆంజనేయులు రాజంపేటకురాజంపేట ఎస్సై మహేష్ కామారెడ్డి సీసీఎస్‌కు అటాచ్‌మాచారెడ్డి ఎస్సై అనిల్ భిక్కనూర్‌కుబీబీపేట ఎస్సై విజయ్ మాచారెడ్డికిబాన్సువాడ టౌన్ ఎస్సై నవీన్ చంద్ర బీబీపేట ఎస్సైగా బదిలీ అయ్యారు. ఈ బదిలీలతో సంబంధిత అధికారులు వెంటనే కొత్త విధి స్థానాల్లో చేరి బాధ్యతలు స్వీకరించాలని ఎస్పీ ఆదేశించినట్లు సమాచారం. జిల్లా పోలీసు వ్యవస్థలో సమర్థవంతమైన సేవలందించడం, పరిపాలనా సమన్వయాన్ని మరింత మెరుగుపరచడం లక్ష్యంగా ఈ బదిలీలు చేపట్టినట్లు తెలుస్తోంది.

## నీటి ఎద్దడి నివారణకు బోరు వేయించిన సర్పంచ్

**పిట్లం జూలై 16 (జనం సాక్షి)** పిట్లం మండల పరిధిలోని గోద్మేగాం లో నూతన బోర్ బావి పనులను ప్రారంభించినట్లు గ్రామ సర్పంచ్ పట్లోళ్ల శృతిక సాయినాథ్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... గ్రామ ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యల్లో భాగంగా నూతన బోర్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గ్రామంలో ప్రతి ఇంటికి తాగునీరు అందేలా అవసరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. అలాగే ప్రతి ఒక్కరూ నీటిని వృధా చేయకుండా పొదుపుగా వినియోగించి భవిష్యత్ తరాలకు నీటి వనరులను పరిరక్షించాలని గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. నూతన బోరు పనులను ప్రారంభించిన సర్పంచ్ కి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. నూతన బోరు ఏర్పాటు చేపట్టడం పట్ల ప్రజలు అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.



## వేల్పూర్ లో వైభవంగా సత్యనారాయణ స్వామి వ్రతాలు

**వేల్పూర్ జూలై 16 (జనంసాక్షి)** వేల్పూర్ పరిధిలోగల గోవిందగిరి దివ్య యోగాశ్రమంలో గురువారం శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాల్ని వైభవంగా నిర్వహించారు. ధ్యాన మందిరంలో సామూహికంగా భజనలు చేశారు. అన్నపూజ, గోమాత పూజ అన్నదాతల సమక్షంలో నిర్వహించారు. పల్లకి సేవను ఘనంగా నిర్వహించారు. వేల్పూర్ మండలంలోని సీతారాం పల్లె గ్రామానికి చెందిన సుంకిశాల తనూశ్రీ నవీన్ గౌడ్ దంపతులు, అంక్సాపూర్ గ్రామానికి చెందిన దీకొండ లావణ్య మాధవ్ దంపతులు శ్రీ సత్యనారాయణ స్వామి పూజను చేసి అన్నదానం చేశారు. కార్యక్రమంలో అబ్బగోని జగదీశ్వర్ గౌడ్, నోముల గంగారెడ్డి, మోహన్, గడ్డం మల్లేష్, దమ్మాయి లక్ష్మి, కొండ అశోక్ గౌడ్, కుంట సువర్ణ, కోరెం గోపి స్వామి, కండక్టర్ నర్సయ్య, కంకణాల రాజేశ్వర్, కమిటీ సభ్యులు, భజన కళాకారులు, సాయి సేవకులు, సాయి భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## జూనియర్ ప్రభుత్వ కళాశాలలో జల శక్తి అభియాన్ - జన భాగీ దారి JSJB -3.0 సదస్సు

**భీంగల్, జులై 16 (జనంసాక్షి)** కేంద్ర జనశక్తి మంత్రిత్వ శాఖ, తెలంగాణ ప్రభుత్వం అఆఓం ఆదేశాల మేరకు ఈరోజు భీంగల్ పట్టణంలోని జూనియర్ కళాశాలలో “జల శక్తి అభియాన్ - జన భాగీ దారి “ఏూఏః -3.0 లో భాగంగా క్యాచ్ ది రైన్ అవగాహన కార్యక్రమం నిర్వహించడం తో పాటు నీటి సంరక్షణ కొరకు ప్రతిజ్ఞ చేయించి విద్యార్థులతో చర్చ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ గజానంద్ గారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఇంటి వద్ద ఇంకుడు గుంతలను నిర్మించి భూగర్భ జలాలను పెంచడంలో తమ వంతు సహాయం అందించాలని కోరారు. నీరు ప్రాణాధారమని , నీటిని వృధా చేయకుండా సంరక్షించడం ద్వారా భవిష్యత్తును రక్షించవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గారు, లెక్చరర్స్ , మున్సిపల్ మేనేజర్ గారు, విద్యార్థులు,మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



## ఎల్ నినో ప్రభావం వల్ల రైతులు ఆరుతడి పంటలపై దృష్టి సారించాలి

**పిట్లం జూలై 16(జనంసాక్షి)** పిట్లం మండల పరిధిలోని తిమ్మానగర్ గ్రామంలో రైతు అవగాహన సదస్సు ఏర్పాటు చేసినట్లు మండల వ్యవసాయ అధికారి వినోద్ తెలిపారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి వినోద్ మాట్లాడుతూ... ఎల్ నినో కారణంగా వర్షాలపై ప్రభావం ఉండడం వలన రైతులకు తక్కువ పంట కాల పరిమితి గల రకాలు ఎంచుకొని వరికి ప్రత్యామ్నాయ ఆరుతడి పంటలపై సోయచిక్కుడు, మినుము, పెసర, కంది లాంటి పప్పు దినుసు పంటలు సాగు చేయాలని సూచించడం జరిగింది. ఒకవేళ పంట నీటి ఎద్దడికి గురైనట్టు అనిపిస్తే రెండు శాతం యూరియా పంటపై పిచికారి చేసినట్లయితే ఒక వారం పాటు పంటపై నీటి ఎద్దడిని అరికట్టవచ్చని తెలిపారు. రైతులు తమ సొంత వ్యవసాయ భూమిలో 100% సబ్సిడీతో ఫామ్ ఫౌండ్ నిర్మించేందుకు అవకాశం ఉంది. ఆసక్తి గల రైతులు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఇటువంటి వాతావరణ పరిస్థితులు ఏర్పడినప్పుడు ఫామ్ ఫౌండ్ లో నిల్వ ఉన్న నీటిని పంటకు వినియోగించుకోవచ్చని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ప్రవీణ్, వ్యవసాయ విస్తరణ అధికారి ప్రదీప్ రెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.





## గ్రామపంచాయతీ ట్యాంకర్ తో నారుమడికి నీరు

శంకరపట్నం జూలై 16 జనంసాక్షి

వరి నారుమడికి గ్రామపంచాయతీ ట్యాంకర్ తో నీరు పెడుతున్న వైనం శంకరపట్నం మండలంలో చోటుచేసుకుంది. మండలంలోని ఓ గ్రామ శివారులో గ్రామపంచాయతీ ట్యాంకర్ ద్వారా నారు మడికి నీరు పెట్టడం చర్చనీయాంశంగా మారింది. గ్రామ సర్పంచ్ తన పొలంలోని నారుమడికి గ్రామ పంచాయతీ ట్యాంకర్ ద్వారా నీటిని పెడుతుండడం గ్రామంలో చర్చనీయాంశంగా మారింది. గ్రామ ప్రజల అవసరాల కోసం ఉద్దేశించిన పంచాయతీ ట్యాంకర్‌ను వ్యక్తిగత అవసరాలకు వినియోగించడం సరైందా అని వారు ప్రశ్నిస్తున్నారు. "సర్పంచ్‌కు ఒక న్యాయం, మాకు మరో న్యాయమా?" అంటూ రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు.గ్రామపంచాయతీ వనరులను వ్యక్తిగత ప్రయోజనాలకు వినియోగించిన అంశంపై సంబంధిత అధికారులు విచారణ జరిపి, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించి ఉంటే తగిన చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు, రైతులు డిమాండ్ చేస్తున్నారు.

## సంచార జాతుల ఓటు హక్కు పై తాసిల్దార్ కు ఫిర్యాదు

ముస్తాబాద్ జూలై 16 (జనం సాక్షి)



ముస్తాబాద్ మండలం మోహిని కుంట గ్రామస్తులు, గ్రామానికి వివిధ ప్రాంతాల నుండి సంచార జాతుల వారు వచ్చి గుడిసెలు వేసుకొని జీవనం కొనసాగిస్తున్నారు అని వీరు గత ఐదు సంవత్సరముల క్రితము వివిధ జిల్లాలలో నివసించే వారిని కొందరు స్వార్థ రాజకీయాల కోసం రెండు మూడు సంవత్సరాల క్రితము వారిని ఎలాంటి ఆధారాలు చెప్పకుండా నివాసయోగ్యత కల్పించారని అంతేకాకుండా ఓటు హక్కు కూడా కల్పించారని వారి స్వార్థం వలన గ్రామానికి రావలసిన ప్రభుత్వ సంక్షేమ పథకాలు వారికి అందుతున్నాయని, దీనివలన మా మోహిని కుంట గ్రామంలోని నిజమైన నిరుపేదలు నష్టపోతున్నారని ప్రస్తుతము నిర్వహిస్తున్న సర్ భాగంలో వారి యొక్క నిజమైన గుర్తించి మా గ్రామంలో ఓటు హక్కును తొలగించాలని తహసిల్దార్ ను కోరారు, వారు మా గ్రామంలో ఓటు హక్కు మా గ్రామస్తులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. అట్టి విషయంలో అధికారులు స్పందించి వారి ఓటు హక్కును తొలగించి వారు ఇంతకు మునుపు ఏ స్థలంలో ఓటు హక్కు కలిగి ఉన్నారో అక్కడే ఉండే విధంగా చేయాలని తాసిల్దార్ వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసి మెరుగు యాదగిరి గౌడ్, కాంగ్రెస్ పార్టీ మహిళ మండల అధ్యక్షులు వనిత,ఉప సర్పంచ్ మోతే బాలరాజ్ గౌడ్, సతీష్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, పల్లాటి కుమార్, పల్లాటి మల్లేశం, గువ్వల రవి, కిషన్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

రుద్రంగి జూలై 15 (జనం సాక్షి)

రుద్రంగి మండలం ఉమ్మడి మానాల గ్రామానికి చెందిన గుగులోత్ ప్రమీలకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా మంజూరైన రూ.60 వేల చెక్కును తెలంగాణ రాష్ట్ర సహకార కో-ఆపరేటివ్ ఛైర్మన్ మానాల మోహన్ రెడ్డి గురువారం అందజేశారు.ఈ సందర్భంగా లబ్ధిదారులకి ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో మానాల సర్పంచ్ బుర్ర శంకర్ గౌడ్, ఉప సర్పంచ్ అశోక్, ఏఎంసి డైరెక్టర్ కొమ్ముల రవీందర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి తూమ్ జలపతి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇండ్లకు ఉపాధి హామీ డబ్బులను వెంటనే చెల్లించాలి

### డిఆర్డిఓ పిడి సాయన్న

ఎడపల్లి, జూలై 16 ( జనంసాక్షి ) :

ఎడపల్లి మండలంలోని అన్ని గ్రామాలలో ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లకు ఉపాధి హామీ పథకం ద్వారా అందించే డబ్బులను వెంటనే చెల్లించాలని గ్రామపంచాయతీ కార్యదర్శులకు డిఆర్డిఓ పిడి, ఎడపల్లి మండల ప్రత్యేక అధికారి సాయన్న ఆదేశించారు. గురువారం ఎడపల్లి మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు ఉపాధి హామీ పథకం అధికారులు సిబ్బందితో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇందిరమ్మ పథకం ద్వారా మంజూరైన లబ్ధిదారులు నిర్మించిన వెంటనే 90 రోజులలో ఉపాధి హామీ పథకం ద్వారా 27, 860 అలాగే మరుగుదొడ్లు పథకం ద్వారా 12 వేల రూపాయలను అందించడం జరుగుతుందన్నారు. ఎడపల్లి మండలంలో మొత్తం 446 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కావడం జరిగిందని ఈ మేరకు లబ్ధిదారులకు ఉపాధి హామీ పథకం సిబ్బంది వెంటనే డబ్బులు చెల్లించాలని ఆయన స్పష్టం చేశారు. గతంలో ఈ చెల్లింపు జిల్లా అధికారుల ఆధీనంలో ఉండేదని అయితే ప్రస్తుతం మండల అధికారులకు అందించడం జరిగిందని అందువల్ల



ఇందిరమ్మ లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రతి 14 రోజులకు ఒకసారి మస్టర్ పూర్తికాగానే, లబ్ధిదారులతో ఇందిరమ్మ ఇండ్ల ఫోటోలు తీస్తూ చెల్లింపులు చేయాలని ఆయన స్పష్టం చేశారు. అలాగే ప్రస్తుత వర్షాకాలం దృష్టిలో పెట్టుకొని సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక ప్రణాళికతో ముందుకు సాగాలన్నారు. అంతే కాకుండా ఎస్ఐఆర్ ను త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని, బోగస్ ఓటర్లను నిర్మూలించే విధంగా ఎస్ఐఆర్ ను పకడ్బందీగా నిర్వహించాలని డిఆర్డిఓ పీడీ, ఎడపల్లి మండల ప్రత్యేక అధికారి సాయన్న స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎడపల్లి ఎంపీడీవో శంకర్ నాయక్, ఎంపీఓ మన్మోహన్, గ్రామపంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ పథకం అధికారులు, సిబ్బంది ఉన్నారు.



## మంత్రి శ్రీధర్ బాబు తోనే అభివృద్ధి సాధ్యం..!

### సిసి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించిన సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్

కమాన్‌పూర్, జూలై 16, (జనంసాక్షి ):

పెద్దపల్లి జిల్లా కమాన్‌పూర్ గ్రామపంచాయతీ పరిధిలోని సుభాష్‌నగర్‌లో ఈజీఎస్ నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను గ్రామ సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్ గురువారం ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ప్రత్యేక చొరవతో మంజూరైన ఈజీఎస్ నిధులు 20 లక్షలతో ఈ అభివృద్ధి పనులు చేపట్టడం పట్ల గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. మంత్రి శ్రీధర్ బాబు తోనే అభివృద్ధి సాధ్యమని.. గ్రామంలోని ప్రతి వార్డులో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం ఇస్తూ దశలవారీగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. సుభాష్‌నగర్‌లో సీసీ రోడ్డు నిర్మాణం పూర్తయిన అనంతరం ప్రజలకు మెరుగైన రాకపోకల సౌకర్యం కలుగుతుందని పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధికి నిరంతరం సహకరిస్తున్న మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మహమ్మద్ రఫీక్ సోహెల్, వార్డు సభ్యులు గుంజపడుగు నవీన్, కమ్మగోని మౌనిక, మల్లారపు మానస?అరుణ్ కుమార్, మేడగోని సత్యమ్మ?శ్రీనివాస్, బోగే లక్ష్మి?రమేష్, మెరుగు కుమార్, గోడిశెల లింగస్వామి, నాయకులు సయ్యద్ ఇక్బాల్, నగునూరి నర్సయ్య, రంగు శ్రీనివాస్, బొజ్జ రాజసాగర్, బొజ్జ చారి, గర్రెపెల్లి వెంకన్న, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

జనంసాక్షి గంగాధర మండలం:

గంగాధర గ్రామంలోని నిరుపేద కుటుంబానికి చెందిన పూరడి సాయి కుమార్ అనే యువకుడు ప్రమాదానికి గురై తీవ్ర గాయాలతో కోమాలోకి వెళ్లగా హైదరాబాదులోని నిమ్స్ ఆసుపత్రిలో అత్యవసరంగా బెడ్ కావాలని స్థానిక సర్పంచ్ పడాల భాగ్యలక్ష్మి రాజన్న చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం దృష్టికి తీసుకువెళ్లగా ఆయన వెంటనే స్పందించి నిమ్స్ ఆసుపత్రి డాక్టర్లతో మాట్లాడి అత్యవసర బెడ్ ఏర్పాటు చేయించి సాయి కుమార్ వైద్య చికిత్స కోసం ఎల్.ఓ.సి.కూడా ఇప్పిస్తానని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారని తెలిపారు పేద కుటుంబానికి చెందిన యువకుడికి ఆపదలో అండగా నిలిచి మానవత్వం చాటుకున్న చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు సర్పంచ్ మరియు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.



## ఉద్యమకారులకు సంక్షేమ పథకాలు

# అమలు చేయాలి

### మంథని నాయకుల డిమాండ్

మంథని, జూలై 16, (జనంసాక్షి) :

తెలంగాణ ఉద్యమకారులకు ఇంటి స్థలం, ఉపాధి, వైద్యం, పెన్షన్‌తో కూడిన సమగ్ర సంక్షేమ పథకాలను వెంటనే అమలు చేయాలని తెలంగాణ ఉద్యమకారుల సంఘం మంథని నాయకులు డిమాండ్ చేశారు. గురువారం హైదరాబాద్‌లోని సచివాలయం ఎదురుగా ఉన్న అమరుల జ్యోతి వద్ద కేకే కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న ఉద్యమకారులతో సంప్రదింపుల ప్రక్రియలో భాగంగా ఉమ్మడి కరీంనగర్, మంచిర్యాల జిల్లాల ఉద్యమకారులతో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కేకే కమిటీ సభ్యులు కేకే, ప్రొఫెసర్ కోదండరాం, అద్దంకి దయాకర్, రాములు నాయక్, మోతె శోభన్ రెడ్డి పాల్గొన్నారు. మంథనికి చెందిన ఉద్యమకారులు తెలంగాణ ఉద్యమకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు పిడమర్తి రవి ఆదేశాల మేరకు కమిటీ ముందు హాజరై పలు సూచనలు చేశారు.

ఉద్యమకారుల గుర్తింపు ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని వారు కోరారు. ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా ప్రతి ఉద్యమకారుడికి 250 గజాల ఇంటి స్థలం, నెలకు 25 వేల రూపాయల పెన్షన్, 1000 కోట్ల రూపాయలతో ఉద్యమకారుల కార్పొరేషన్ ఏర్పాటు, ఉచిత వైద్యం, ఉద్యమకారుల పిల్లలకు ఉచిత విద్య వంటి సంక్షేమ పథకాలను అందించాలని విజ్ఞప్తి చేశారు. ఉద్యమకారులకు శాశ్వత సామాజిక భద్రత కల్పించాలని, ఈ ప్రక్రియలో కాలయాపన చేయకుండా సత్వర న్యాయం చేయాలని కమిటీ ముందు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల సంఘనీ ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జి కావటి సతీష్, మంథని ఉద్యమకారులు మిరాల రామిరెడ్డి, సాదుల శ్రీను, గుడిసె గట్టయ్య, ఎస్ కే ముజీబ్, కోరవేన కుమార్, కాసిపేట మల్లేష్, కట్టకోళ్ల విజయ్, కాసు ధర్మరాజ్, జావీద్ ఖాన్, పెండెం రాజేష్ తదితరులు పాల్గొన్నారు

# వర్షాల కోసం కప్పతల్లి ఆట

## గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు చేసిన రైతులు



ముత్తారం,జులై 16(జనంసాక్షి): వర్షాలు కురవాలని,పంటలు బాగా పండాలని కోరుకుంటూ గురువారం రైతులు సంప్రదాయ కప్పతల్లి ఆట ఆడి గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముత్తారం మండలం మచ్చుపేట గ్రామంలో రైతులు రెండు కప్పలను ఆకులతో కట్టేకు కట్టి,భుజంపై పెట్టుకుని ఇంటింటికి తిరిగి "కప్పతల్లి వర్షం కురిపించు తల్లి" అంటూ పాటలు పాడారు.చిన్నప్పటి నుంచి మా పెద్దలు ఈ ఆచారం చేస్తున్నారు. కప్పతల్లిని మెప్పిస్తే వానలు కురుస్తాయని నమ్మకం"అని గ్రామ పెద్దలు చెప్పారు.అనంతరం రైతులు గ్రామ దేవతలు పోచమ్మ, మైసమ్మ ఆలయాల వద్ద ప్రత్యేక పూజలు చేశారు. పసుపు, కుంకుమ, పూలు, నైవేద్యం సమర్పించి వర్షాలు కురిపించాలని మొక్కులు చెల్లించుకున్నారు. విత్తనాలు వేశాం.సకాలంలో వర్షం రాకపోతే పంట నష్టపోతాం.దేవుడి దయతో మంచి వర్షాలు రావాలి" అని రైతులు ప్రార్థించారు.వర్షాలు ఆలస్యం కావడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వం కూడా త్వరగా విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచాలని కోరారు. సాంప్రదాయాలతో పాటు వాతావరణ శాఖ సూచనలు కూడా పాటిస్తూ విత్తనాలు వేస్తాం. కానీ వర్షం కోసం దేవుడిని కూడా ప్రార్థించక తప్పడం లేదు" అని ఒక రైతులు అంటున్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ చిలువెరీ జ్యోతి లక్ష్మణ్, భూమయ్య, గొర్ల స్వామి,బొడ్డు రాజేశం, ఎలాగందుల భూమయ్య, మడ్డి రాజు,గరిగంటి మధునయ్య,తిరుమల రాజు,చిలువెరీ లింగయ్య,కాసులల్ కుమార్,కిసరా రమేష్,ముత్తే లక్ష్మయ్య, కానిగంటి మొగిలి,తాళ్ల రాయమల్లు, అలిశెట్టి మధుకర్, కంచు రమేష్,కిసారా రాములు, కొట్టె బాణయ్య, పులిపాక ఓదెలు,లల్లూ,యశ్వంత్, జానీ తోపాటు రైతులు తదితరులు పాల్గొన్నారు

# సిరిసిల్ల నుండి హైదరాబాద్‌కు అదనపు బస్సులు నడపాలి

## టి,ఎస్,ఆర్,టి,సి,డిపో మేనేజర్‌కు వినతి

## బి,ఆర్,ఎస్,వి నాయకులు కంచర్ల రవి గౌడ్



**సిరిసిల్ల టౌన్ జూలై 15 (జనంసాక్షి)** సిరిసిల్ల నుంచి హైదరాబాద్‌కు వెంటనే అదనపు ఆర్టీసీ బస్సులు నడపాలని బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు డిపో మేనేజర్ ప్రకాశ్‌రావుకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా రవి గౌడ్ మాట్లాడుతూ సిరిసిల్ల- హైదరాబాద్ బస్సుల సమస్యపై పలుమార్లు వినతిపత్రాలు సమర్పించినప్పటికీ అధికారులు స్పందించకపోవడం బాధాకరమన్నారు. సిరిసిల్ల ప్రజల ఇబ్బందులను గుర్తించి వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు.సిరిసిల్ల నుంచి హైదరాబాద్‌కు నేరుగా నడిచే బస్సులు తక్కువగా ఉండటంతో విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారులు, సాధారణ ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ముఖ్యంగా వేములవాడ నుంచి వచ్చే బస్సులు అక్కడికే పూర్తిగా నిండిపోవడంతో సిరిసిల్లలో ప్రయాణికులకు సీట్లు దొరకడం లేదన్నారు. ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని సిరిసిల్ల డిపో నుంచి హైదరాబాద్‌కు ఉదయం 4 గంటల నుంచి సాయంత్రం 7 గంటల వరకు అదనపు ప్రత్యేక బస్సు సర్వీసులను వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ప్రజల సమస్యను పరిష్కరించి అదనపు బస్సులు ఏర్పాటు చేయకపోతే బిఆర్ఎస్వి ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని, హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నాయకులు మట్టే శ్రీనివాస్, ఆరెల్లి వినయ్ కుమార్, మల్యాల ప్రవీణ్, శివ,శశి అనిరుద్, రాజు తదితరులు పాల్గొన్నారు.



**కంబాపూర్ కాకివాగు రిటర్నింగ్ వాళ్లుకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతారావు**

**పిట్లం జూలై 16(జనం సాక్షి)**

పిట్లం మండల పరిధిలోని కంబాపూర్ కాకి వాగుపై నూతనంగా నిర్మించనున్న రిటైనింగ్ వాల్ పనులకు జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతారావు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... గత సంవత్సరం వర్షాకాలంలో వరద ముప్పు కారణంగా రోడ్డు ధ్వంసమై రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. స్థానిక సర్పంచ్ సుజాత శ్రావణ్ దేశాయ్, గ్రామస్తులు అందరూ ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా కాకి వాగు పై ఇరువైపులా రిటర్నింగ్ వాళ్ళు ఏర్పాటుకు ఆమోదపరిచారు. తక్షణమే పనులు కూడా ప్రారంభించారు. నేడు ఇచ్చిన మాట ప్రకారం కంబాపూర్ గోద్మేగాం రిటైనింగ్ వాల్ నిర్మించడంతో గ్రామస్తులందరూ ఎమ్మెల్యే తోట లక్ష్మికాంతరావుకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# దుబాయ్‌లో ఉద్యోగాల భర్తీకి ఇంటర్వ్యూలు

## - జిల్లా ఉపాధి కల్పనాధికారి ఎం. రాజశేఖర్

పెద్దపల్లి,జూలై 16(జనంసాక్షి) : యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ లోని దుబాయ్‌లో గల ఒక ప్రముఖ కంపెనీలో ఖాళీగా ఉన్న విదేశీ ఉద్యోగాల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి ఎం. రాజశేఖర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.తెలంగాణ ప్రభుత్వ రిక్రూట్‌మెంట్ ఏజెన్సీ అయిన 'తెలంగాణ ఓవర్సీస్ మాన్‌పవర్ కంపెనీ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఈ నియామకాలు జరుగుతాయని, ప్రస్తుతం క్లీనర్స్, టైల్ మేసన్, ఆల్ రౌండర్ మేసన్, బ్లాక్/ప్లాస్టర్ మేసన్, స్టీల్ ఫిక్సర్, షట్టరింగ్ కార్పెంటర్, ప్లంబర్, ఇండస్ట్రియల్ ఎలక్ట్రీషియన్, పెయింటింగ్ కార్పెంటర్,మిగ్ (ఎంఐజి) వెల్డర్, జనరల్ హెల్పర్ విభాగాల్లో మొత్తం 500 మంది అభ్యర్థుల అవసరం ఉందని తెలిపారు.ఈ ఉద్యోగాలకు ఎంపికైన వారికి నైపుణ్య గ్రేడ్ ప్రకారం ఓవర్ టైంతో పాటు వేతనం అందించబడుతుందని, వసతి, రవాణా, భోజన సౌకర్యం యజమాని ద్వారా కల్పించబడుతుందని, రోజుకు 9 గంటల పని, అదనంగా ఓవర్ టైం ఉంటుందని, ఆసక్తి గల అభ్యర్థులు సంబంధిత ట్రేడ్లలో అనుభవం కలిగి ఉండాలని సూచించారు.ఈ నియామక ప్రక్రియ 'వాక్-ఇన్ ఇంటర్వ్యూ' ద్వారా జరుగుతుందని,ఇంటర్వ్యూలు జూలై 21న హైదరాబాద్‌లోని మసాబ్ ట్యాంక్ సమీపంలో ఉన్న 'టామ్ కామ్ (టాం కం)' కార్యాలయంలో నిర్వహించబడుతాయని, ఆసక్తి గల అభ్యర్థులు తమ బయోడేటా, పాస్‌పోర్ట్, విద్యార్హత, అనుభవ ధృవీకరణ పత్రాలతో ఇంటర్వ్యూకు హాజరుకావాలని, మరిన్ని వివరాలకు 8328602231,9440050951,9440051452 ఫోన్



# ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య

## పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎంపీడీవో

ముత్తారం జులై 16(జనంసాక్షి): ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ అన్నారు.గురువారం ముత్తారం మండలం హరిపురం గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. తరగతి గదులను పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు. మధ్యాహ్న భోజనం,తాగునీరు,మౌలిక సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు.అనంతరం గ్రామస్థులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ,ప్రభుత్వం విద్యకు పెద్దపీట వేస్తోంది.ప్రభుత్వ బడుల్లో ఉచిత పుస్తకాలు,యూనిఫామ్‌లు,మధ్యాహ్న భోజనం అందిస్తున్నారు. ఉపాధ్యాయులు బాధ్యతగా పాఠాలు బోధించాలి. విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు రావాలి" అని సూచించారు.తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి నాణ్యమైన విద్య అందేలా చూడాలని కోరారు.పాఠశాలలో ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని ఉపాధ్యాయులకు చెప్పారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ మెంగని సమత తిరుపతి,ఉపాధ్యాయురాలు సమత, వార్డు సభ్యులు ఎజ్జ లత తిరుపతి,యార సునీత రాజిరెడ్డి,ఎగుర్ల జ్యోతి రాజు,బండారి రవీందర్,తోపాటు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

# కేజీబీవీ, ఎస్సీ హాస్టల్ లను తనిఖీ చేసిన ఎడపల్లి మండల ప్రత్యేక అధికారి సాయన్న

ఎడపల్లి, జూలై 16 ( జనంసాక్షి ) : ఎడపల్లి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ఎస్సీ హాస్టల్ లను గురువారం డిఆర్డిఓ పీడీ, ఎడపల్లి మండల ప్రత్యేక అధికారి సాయన్న తనిఖీ చేశారు. ఈ మేరకు విద్యార్థుల సౌకర్యాలపై ఆరా తీయడంతో పాటు ప్రభుత్వం అందిస్తున్న మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందుతుందో లేదో అడిగి తెలుసుకున్నారు. అలాగే భోజనం నాణ్యతను పరిశీలించడంతో పాటు మంచి పౌష్టికారాన్ని విద్యార్థులకు అందించాలని ఆదేశించారు. కేజీబీవీలో ప్రహరీ గోడ నిర్మాణం వెంటనే పూర్తి చేయాలని, ఎస్సీ హాస్టల్ లో పేరుకుపోయిన పొదళ్లను తొలగించి శుభ్రంగా ఉంచాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఎస్సీ హాస్టల్ విద్యార్థులకు డిఆర్డిఓ పిడి మండల ప్రత్యేక అధికారి సాయన్న కాసేపు పాఠాలు బోధించారు. ఆయన వెంట ఎడపల్లి మండల ఎంపీడీవో శంకర్ నాయక్, కేజీబీవీ ఎస్ఓ రజిని, ఎస్సీ హాస్టల్ వార్డెన్ శ్రీకర్ తదితరులు ఉన్నారు.

# అరుదైన ప్రాణాంతక వ్యాధిని జయించిన బాలిక

## అత్యవసర చికిత్స అందించిన సోమాజిగూడ యశోద హాస్పిటల్స్ సీనియర్ వైద్యులు కరణం అశోక్ కుమార్..

**కరీంనగర్ బ్యూరో, జూలై 16 (జనంసాక్షి) :** థ్రోంబోటిక్ థ్రోంబోసైటోపెనిక్ పర్పురా (టీటీపీ) అనే అత్యంత అరుదైన, ప్రమాదకరమైన రక్త సంబంధిత వ్యాధితో బాధపడుతున్న 15 ఏళ్ల బాలిక ప్రాణాలను సోమాజిగూడ యశోద హాస్పిటల్స్ వైద్య నిపుణులు విజయవంతంగా కాపాడారు. తీవ్రమైన జ్వరం, రక్తహీనత (అనీమియా) రక్తస్రావం అవుతున్న పరిస్థితిలో ఆ బాలికను హాస్పిటల్ ఎమర్జెన్సీ విభాగానికి తీసుకువచ్చారు. అంతకుముందు వేరే హాస్పిటల్లో సాధారణ రక్తం ప్లేట్లెట్ ఎక్కించడం లాంటి చికిత్సలు చేసినప్పటికీ ఆమె పరిస్థితి మెరుగుపడలేదు, మరింత విషమించింది. దీనితో అత్యవసరంగా, మెరుగైన వైద్య సేవలు అవసరమయ్యాయి. యశోద ఆస్పత్రికి చేరుకోగానే, ఇక్కడి మల్టీడిసిప్లినరీ వైద్య బృందం వెంటనే ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహించి, ఆమెకు 'టీటీపీ'ఉన్నట్లు నిర్ధారించారు. ఈ వ్యాధి వల్ల శరీరంలోని చిన్న రక్తనాళాల్లో సూక్ష్మ రక్తపు గడ్డలు ఏర్పడతాయి. ఇది అవయవాల పనితీరును దెబ్బతీయడంతో పాటుగా, శరీరంలో ప్లేట్లెట్లను ప్రమాదకరమైన స్థాయికి పడిపోయేలా చేస్తుంది. పరిస్థితి తీవ్రతను గుర్తించిన వైద్య బృందం, వెంటనే ఆమెను మెడికల్ ఐసియుకు తరలించి, 'ఫ్రెష్ ఫ్రోజెన్ ప్లాస్మా' ఎక్కించడం ప్రారంభించారు. ఆమె స్పృహ కోల్పోతున్నట్లు గమనించి వెంటనే మెకానికల్ వెంటిలేటర్ పై ఉంచి చికిత్స అందించారు. సాధారణ స్థాయికి వచ్చే వరకు ఈ చికిత్సను కొనసాగించారు. కొన్ని వారాల పాటు అబ్జర్వేషన్లో ఉంచిన తర్వాత ఆమె పూర్తిగా కోలుకోవడంతో సురక్షితంగా డిశ్చార్జ్ చేశారు. ఈ సందర్భంగా ఆస్పత్రి సీనియర్ వైద్యుడు కరణం అశోక్ కుమార్ మాట్లాడుతూ... తమ అధునాతన వైద్యసదుపాయాల సహాయంతో వేగంగా స్పందించి ఈ ప్రాణాంతక పరిస్థితి నుండి రోగిని కాపాడామని తెలిపారు. విజయవంతమైన ఈ చికిత్స, అత్యంత సంక్లిష్టమైన హెమటాలాజికల్ (రక్త సంబంధిత) ఎమర్జెన్సీలను ఎదుర్కోవడంలో యశోద హాస్పిటల్స్ సామర్థ్యాలను ప్రతిబింబిస్తుందన్నారు. హాస్పిటల్ బి'బ్లాక్ 5వ అంతస్తులో కొత్తగా ఏర్పాటు చేసిన అత్యాధునిక 'బోన్ మారో ట్రాన్స్ ప్లాంట్ బ్లాక', క్లిష్టమైన రక్త సంబంధిత వ్యాధులు, తీవ్రమైన బోన్ మారో సమస్యలు పిల్లల క్యాన్సర్ ఎమర్జెన్సీలకు 24 గంటల పాటు నిపుణులైన వైద్య సేవలు అందించడానికి అవసరమైన అధునాతన సదుపాయాలతో పూర్తిగా సన్నద్ధమై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ మేనేజర్ సుధీర్‌రెడ్డి, సీనియర్ ఎగ్జిక్యూటివ్ పొన్నాల రాజు తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాదాల అదుపునకు పటిష్ట చర్యలు

### బ్లాక్ స్పాట్‌ను పరిశీలించిన జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే

### రక్షణ చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశం:అనంతరం మిడ్ మానేరు డ్యామ్ సందర్శన

**బోయినపల్లి, జూలై 16 (జనంసాక్షి):** రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తూ జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే గురువారం బోయినపల్లి మండలం కొదురుపాక చౌరస్తాలోని ప్రమాదకర ప్రాంతాన్ని (బ్లాక్ స్పాట్) క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వేములవాడ రూరల్ సీఐ శ్రీనివాస్, బోయినపల్లి ఎస్ఐ రమాకాంత్ లతో కలిసి ఆయన ప్రమాద స్థలాన్ని క్షుణ్ణంగా పరిశీలించి, ప్రమాదాలకు దారితీసే కారణాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. ప్రజల విలువైన ప్రాణాలను కాపాడేందుకు ప్రమాదకర ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ తక్షణ రక్షణ చర్యలు చేపట్టాలన్నారు. ప్రమాదకర మలుపుల వద్ద హెచ్చరిక బోర్డుల ఏర్పాటు, అవసరమైన చోట స్పీడ్ బ్రేకర్ల నిర్మాణం, రాత్రి వేళల్లో వెలుతురు కోసం స్ట్రీట్ లైట్లు ఏర్పాటు చేయాలని సూచించారు. రోడ్డు భద్రతా నియమాలకు అనుగుణంగా ప్రయాణికులకు అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించాలన్నారు. వాహనదారులు కూడా అతివేగం, నిర్లక్ష్యపు డ్రైవింగ్‌కు దూరంగా ఉంటూ, హెల్మెట్, సీటుబెల్ట్ తప్పనిసరిగా ధరించి సురక్షిత ప్రయాణం సాగించాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.



మిడ్ మానేరు భద్రతపై సమీక్ష

బ్లాక్ స్పాట్ పరిశీలన అనంతరం ఎస్పీ మహేష్ బి.గితే మిడ్ మానేర్ డ్యామ్‌ను సందర్శించారు. డ్యామ్ ఇంజనీర్లతో మాట్లాడి భద్రతా ప్రమాణాలు, ముందస్తు జాగ్రత్తలపై సమీక్ష నిర్వహించారు. డ్యామ్ పరిసర ప్రాంతాల్లో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో అప్రమత్తంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వేములవాడ రూరల్ సి.ఐ శ్రీనివాస్, ఎస్.ఐ రమాకాంత్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## రాష్ట్ర స్థాయి పోటీలలో పారమిత విద్యార్థి ప్రతిభ

### పారమిత విద్యాసంస్థల చైర్మన్ ఇ. ప్రసాదరావు

**కరీంనగర్ అర్బన్, జూలై 16 (జనంసాక్షి) :** స్థానిక నగరంలోని పారమిత ఉన్నత పాఠశాలలో తొమ్మిదవ తరగతి చదువుతున్న మత్స శ్రీముఖి రాష్ట్ర స్థాయి అబాకస్ పోటీలో అద్భుత ప్రతిభ కనబరచి ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకున్నదని పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలాజి తెలిపారు.ఇటీవల హైదరాబాద్ నగరంలో "సిప్ అబాకస్ " సంస్థ వారి ఆద్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి అబాకస్ పోటీలో రాష్ట్ర వ్యాప్తంగా 3200 మంది విద్యార్థులు పాల్గొనగా పారమిత ఉన్నత పాఠశాలలో 9 వ తరగతి చదువుతున్న మత్స శ్రీముఖి అత్యుత్తమ ప్రతిభ కనబరచి 11 దశలలో అసాధారణ నైపుణ్యంతో అద్భుత ప్రతిభ కనబరచి ద్వితీయ స్థానం కైవసం చేసుకుంది. ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయి అబాకస్ పోటీలలో అద్భుత ప్రదర్శన కనబరచిన శ్రీముఖిని పాఠశాల చైర్మన్ డా. ఇనుగంటి ప్రసాదరావు, పాఠశాల డైరెక్టర్లు ప్రసూన, రశ్మిత, అనుకర్ రావు, వినోదరావు, వి.యు. ఎం. ప్రసాద్, హనుమంతరావు, ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్, బాలాజీ, కవిత ప్రసాద్, సమన్వయకర్తలు ప్రత్యేకంగా అభినందించారు.



## గూడ్స్ వాహనాల్లో కూలీల తరలింపుపై ప్రత్యేక డ్రైవ్

### మూడు వాహనాలు సీజ్..

### అవగాహన కల్పించిన ఎంవీఐ వంశీధర్

**బోయినపల్లి, జూలై 16 (జనం సాక్షి)** గూడ్స్ వాహనాల్లో కూలీలను తరలిస్తే కఠిన చర్యలు తప్పవని సిరిసిల్ల మోటర్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ వంశీధర్ హెచ్చరించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం వెంకటరావుపల్లి వద్ద గురువారం ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు.

ఈ సందర్భంగా గూడ్స్ వాహనాల్లో కూలీలను అక్రమంగా తరలిస్తున్న మూడు వాహనాలను అధికారులు సీజ్ చేశారు. అనంతరం ఎంవీఐ వంశీధర్ స్వయంగా పొలాల్లో నాట్లు వేస్తున్న కూలీల వద్దకు వెళ్లి గూడ్స్ వాహనాల్లో ప్రయాణించడం వల్ల జరిగే ప్రమాదాలు, నష్టాల గురించి వివరించి అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గూడ్స్ వాహనాలు సరుకుల రవాణా కోసం మాత్రమే ఉద్దేశించినవని, వాటిలో కూలీలను తరలించడం చట్టవిరుద్ధమని తెలిపారు. అలాంటి వాహనాల్లో ప్రయాణించడం వల్ల ప్రమాదాలు సంభవించే అవకాశం ఎక్కువగా ఉంటుందని పేర్కొన్నారు.

కూలీలను గూడ్స్ వాహనాల్లో తరలించే యజమానులు, డ్రైవర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కూలీలు సైతం తమ భద్రతను దృష్టిలో ఉంచుకుని ప్యాసింజర్ వాహనాల్లోనే ప్రయాణించాలని, అప్పుడే సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోగలరని సూచించారు.



## భక్తులు లేక వేలవేల బోతున్న భీమన్న ఆలయం..

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి జూలై 16 (జనంసాక్షి)** ఆషాడ మాసం ప్రారంభం కావడంతో వేములవాడ శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో భక్తులు లేక వేలవేలబోతుంది.ఆషాఢ మాసం ప్రభావం స్పష్టంగా కనిపిస్తోంది.నిత్యం వేలాది మంది భక్తులతో సందడిగా ఉండే ఆలయ క్యూ లైన్లు, కల్యాణకట్ట,ఆలయ పరిసరాలు ప్రస్తుతం నిర్మానుష్యంగా మారాయి. ఆషాఢ మాసం ప్రారంభం కావడంతో భక్తుల రాక గణనీయంగా తగ్గింది.బుధవారం నుంచి ఆషాఢ మాసం ప్రారంభం కావడంతో ఆలయంలో భక్తుల రద్దీ తగ్గింది. ముఖ్యంగా వివాహాలు, గృహప్రవేశాలు వంటి శుభకార్యాలు ఈ నెలలో నిర్వహించకపోవడంతో మొక్కులు చెల్లించుకునేందుకు వచ్చే భక్తుల సంఖ్య కూడా తగ్గింది.ఆషాఢ మాసాన్ని శుభకార్యాలకు అనుకూలం కాదని చాలామంది భావించడం, ఈ నెలను అమ్మవారి మాసంగా పరిగణించి బోనాలు, జాతరలతో ఎక్కువ మంది భక్తులు అమ్మవారి ఆలయాలకే వెళ్లడం, అలాగే వర్షాకాలం కారణంగా సుదూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తుల సంఖ్య తగ్గడం కూడా రద్దీ తగ్గడానికి ప్రధాన కారణాలుగా చెబుతున్నారు. ఆలయంలో స్వామివారికి నిర్వహించే నిత్య పూజలు, అభిషేకాలు, కైంకర్యాలు యథావిధిగా కొనసాగుతున్నాయి. భక్తుల సంఖ్య తగ్గినా స్వామివారి సేవలో ఎలాంటి లోటు లేకుండా ఆలయ అర్చకులు నిత్యకైంకర్యాలను నిర్వహిస్తున్నారు.ఆషాఢ మాసం ముగిసి శ్రావణ మాసం ప్రారంభమైన తర్వాత తిరిగి భక్తుల రద్దీ పెరిగే అవకాశం ఉందని ఆలయ వర్గాలు భావిస్తున్నాయి.



## కరీంనగర్‌లో వైభవంగా శ్రీ జగన్నాథ రథయాత్ర మహోత్సవం

### కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్‌తో కలిసి రథయాత్రలో పాల్గొన్న నగర మేయర్ కొలగాని శ్రీనివాస్

**కరీంనగర్ బ్యూరో, జూలై 16 (జనంసాక్షి) :** కరీంనగర్ నగరంలో ఇస్కాన్ శ్రీ రాధా గోవింద మందిరం ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ జగన్నాథ రథయాత్ర మహోత్సవం గురువారం అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో ప్రారంభమైంది. ఈ ఆధ్యాత్మిక వేడుకలో గౌరవ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ తో కలిసి నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ పాల్గొని జగన్నాథుని రథాన్ని భక్తులతో కలిసి లాగి రథయాత్రను ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ... రథం పై కొలువై ఉన్న శ్రీ జగన్నాథ స్వామివారిని దర్శించుకోవడం ప్రతి భక్తుడి జన్మను ధన్యంచేస్తుందని పేర్కొన్నారు. జగన్నాథుని ఆశీస్సులు కరీంనగర్ నగర ప్రజలందరి పై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. నగరంలో ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా సమాజంలో సోదరభావం, సద్భావన, ఆధ్యాత్మిక చైతన్యం మరింత పెంపొందుతాయని అన్నారు. నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ... శ్రీజగన్నాథ రథయాత్ర భారతీయ సంస్కృతి, సనాతన ధర్మ వైభవానికి ప్రతీక అని పేర్కొన్నారు. భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న ఈ మహోత్సవం నగర ప్రజల్లో ఆధ్యాత్మిక భావనను మరింత పెంపొందిస్తుందని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాల విజయవంతమైన నిర్వహణకు ఇస్కాన్ సంస్థ, నిర్వాహకులు చేస్తున్న సేవలు అభినందనీయమని కొనియాడారు. ఈ మహోత్సవంలో డిప్యూటీ మేయర్ వై సునీల్ రావు, కార్పొరేటర్లు, శ్రీ జగన్నాథ రథయాత్ర ఉత్సవ కమిటీ ప్రతినిధులు, డాక్టర్ నరహరి దాస్, కన్న కృష్ణ , డాక్టర్ ఎన్. రాధాకృష్ణ రెడ్డి, డాక్టర్ ఇ. విజయేందర్ రెడ్డి, తుమ్మల రమేష్ రెడ్డి, కొమురవెల్లి వెంకటేశం, కెప్టెన్ వడ్ల మధుసూధన్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, ఇస్కాన్ నిర్వాహకులు, వివిధ సంఘాల ప్రతినిధులు, వేలాది మంది భక్తులు పాల్గొని శ్రీ జగన్నాథ స్వామివారి ఆశీస్సులు పొందారు.

## నేటి నుండి నవోదయలో క్లస్టర్ స్థాయి పోటీలు

**చొప్పదండి ,జూలై 16( జనం సాక్షి):** చొప్పదండి జవహర్ నవోదయ విద్యాలయంలో శుక్రవారం నుండి హైదరాబాద్ క్లస్టర్ స్థాయి 34వ బాల్ పోటీలు నిర్వహించబడునని విద్యాలయ ప్రిన్సిపాల్ కే బ్రహ్మానందరెడ్డి తెలిపారు. రెండు రోజులపాటు నిర్వహించే ఈ క్రీడా పోటీలలో తెలంగాణ రాష్ట్రంలోని 15 జవహర్ నవోదయ విద్యాలయాల నుండి సుమారు 400 మంది బాలురు, బాలికలు పాల్గొంటారని తెలిపారు అండర్-14, అండర్-17 అండర్-19 విభాగాల్లో హ్యాండ్బాల్, వాలీబాల్ బాస్కెట్బాల్ పోటీలు నిర్వహించబడతాయని పేర్కొన్నారు.ఈ క్రీడా పోటీలను చొప్పదండి శాసనసభ్యులు డా. మేడిపల్లి సత్యం ప్రారంభిస్తారని, క్రీడా పోటీల ప్రారంభంతో పాటు విద్యాలయంలో ఏర్పాటు చేసిన సంకల్ప్ స్కిల్ ల్యాబ్, మ్యాథ్స్ పార్క్, ప్రముఖ జాతీయ నాయకులు, శాస్త్రవేత్తల విగ్రహాలను ప్రారంభిస్తారని అన్నారు.



## తీగలగుట్టపల్లిలో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల వద్ద ఉద్రిక్తత.. సీపీఐ నేతల అరెస్ట్

కరీంనగర్ టౌన్, జూలై 16, ( జనంసాక్షి)
తీగలగుట్టపల్లిలో నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను అర్హులైన పేదలకు వెంటనే కేటాయించాలని డిమాండ్ చేస్తూ సీపీఐ ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమం ఉద్రిక్తతకు దారితీసింది. ఇళ్లను ఆక్రమించేందుకు ప్రయత్నించిన సీపీఐ నేతలు, పేదలను పోలీసులు అడ్డుకుని అదుపులోకి తీసుకుని కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ మాట్లాడుతూ, గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను అప్పట్లో విమర్శించిన కాంగ్రెస్ ప్రభుత్వం, అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు గడిచినా అర్హులకు పంపిణీ చేయకపోవడం ఎందుకని ప్రశ్నించారు. తీగలగుట్టపల్లి, చింతకుంటలో నిర్మించిన ఇళ్లు ఖాళీగా ఉండటంతో అసాంఘిక కార్యకలాపాలకు కేంద్రాలుగా మారుతున్నాయని ఆరోపించారు. ప్రభుత్వం వెంటనే అర్హులైన పేదలకు ఇళ్లను కేటాయించాలని, లేదంటే సీపీఐ ఆధ్వర్యంలో పేదలతో కలిసి ఆక్రమణ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని పంజాల శ్రీనివాస్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ కరీంనగర్ నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు బీర్ల పద్మ, కొట్టె అంజలి, సిపిఐ శాఖ కార్యదర్శులు చెంచల మురళి,కసిబొజుల సంతోష్ చారి,కాల్వ శ్రీనివాస్ యాదవ్,అల్లేపు రాజు, ఒర్సు కొమురయ్య,నాయకులు మ్యాకల రమ్య,బీర్ల స్వాతి,రజిత,రమ,లక్ష్మి,మల్లిక,ప్రియ తదితరులు పాల్గొన్నారు.

## యూకేలో కైవల్య అకాడమీ వార్షికోత్సవ వేడుకలు..

రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి జూలై 16 (జనంసాక్షి)



కైవల్య అకాడమీ ఆఫ్ ఆర్ట్స్ అండ్ కల్చర్ సంస్థ రెండో వార్షికోత్సవ వేడుకలు రగ్బీలోని ది అవోన్ వ్యాలీ థియేటర్‌లో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అకాడమీ అధ్యక్షురాలు, కూచిపూడి నాట్యాచారిణి కోపల్ వేదం ఆధ్వర్యంలో ఆమె శిష్యులు గణపతి ప్రార్థన,మధురాష్టకం, జతిస్వరం,దశావతార శబ్దం, భామాకలాపం తదితర సాంప్రదాయ నృత్య ప్రదర్శనలతో ప్రేక్షకులను అలరించారు. కుమారి శ్రేయ కథక్ నృత్యాన్ని అద్భుతంగా ప్రదర్శించి విశేష ప్రశంసలు అందుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రగ్బీ మేయర్ నూరియా సయానీ, వార్విక్‌షైర్ హై షెరీఫ్ సుసాన్ హాజరై విద్యార్థులకు సర్టిఫికెట్లు, జ్ఞాపికలు అందజేశారు. అతిథులుగా డిస్ట్రిక్ట్ కౌన్సిల్ సభ్యురాలు హేమ ఎల్లా ప్రగడ, కౌన్సిలర్ ప్రతిభ రెడ్డి, అరియా రత్నం,పలువురు కళాభిమానులు,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. భారతీయ సాంప్రదాయ నృత్య, సాంస్కృతిక విలువలను విదేశీ గడ్డపై భావితరాలకు పరిచయం చేస్తూ కైవల్య అకాడమీ చేస్తున్న కృషిని అతిథులు అభినందించారు.

## చేద బావిలో పడి వ్యక్తి మృతి

పెద్దపల్లి,జూలై 16(జనంసాక్షి) :
పెద్దపల్లి పట్టణ కేంద్రంలోని తిలక్ నగర్ లో నివాసం ఉండే ఒరిస్సా కుటుంబానికి చెందిన సురాని సురేంద్ర సురాని రాజ కుమారి గత 25 సంవత్సరాల క్రితం బ్రతుకుదెరువుకోసం పెద్దపల్లి పట్టణానికి వలస వచ్చి జీవనం కొనసాగిస్తూ 4 గురు సంతానం కలిగిన అనంతరం ఇద్దరు కూతుర్లకు వివాహం చేశారు. సురేంద్ర ఓ టిఫిన్ సెంటర్ లో పనీ చేస్తూ ఉండేవాడు గత సంవత్సరం నుండి పని చేయకుండా మద్యానికి బానిసై బుధవారం రాత్రి ఇంటి సమీపంలోని ఓ చేద బావిలో శవం ఉన్నట్లు స్థానికులు తెలపగా భావి వద్దకు చేరుకోనీ చూడగా మృతుడి చెప్పులు ఆధారంగా గుర్తించిన మృతుని భార్య రాజకుమారి తన భర్త అని పోలీసులకు సమాచారం ఇచ్చింది. కేసు నమోదు చేసిన టౌన్ ఎస్ ఐ నరేష్ కుమార్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## వర్షాభావ పరిస్థితుల్లో పంటలను రక్షించేందుకు రైతులు తగిన చర్యలు చేపట్టాలి

కొత్తపల్లి జూలై 16 (జనంసాక్షి)
ప్రస్తుత వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు నీటిని పొదుపుగా వినియోగిస్తూ పంటలను సంరక్షించేందుకు శాస్త్రీయ పద్ధతులను పాటించాలని వ్యవసాయ శాఖ అధికారి ఏఈఓ ఫజిల్ గారు సూచించింది. వారు మాట్లాడుతూ రైతులు పొలాల్లో అవసరానికి అనుగుణంగా మాత్రమే నీటిని అందించాలని. వెదల్పు బెడ్లు?కాలువలు ( విధానం, ప్రత్యామ్నాయ వరుసల నీటిపారుదల మరియు అత్యవసర నీటిపారుదల వంటి నీటి పొదుపు పద్ధతులను అనుసరించాలని సూచించారు. తేమ కొరత లక్షణాలు కనిపించినప్పుడు 2% యూరియా లేదా 1% పొటాషియం నైట్రేట్ (ఐఓా?) ద్రావణాన్ని 2?3 సార్లు ఆకులపై పిచికారీ చేయడం ద్వారా మొక్కలకు ఉపశమనం కలిగించవచ్చు. నిల్వ నీరు ఉన్న ప్రాంతాల్లో నీటి నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, పంట చుట్టూ తేమను కాపాడేందుకు కలుపు నివారణ, అంతర దుక్కులు వంటి చర్యలు చేపట్టాలని న ా చ ించ ా ర ు . ైర త ు లు వ్యవసాయ అధికారుల సలహాలు పాటిస్తూ, వర్షాభావ పరిస్థితుల్లో పంట నష్టాన్ని తగ్గించే చర్యలు తీసుకోవాలని వ్యవసాయ శాఖ కోరింది. ఈ సమావేశంలో చింతకుంట



FPO chairman శంకరయ్య గారు, AEO ఫజిల్ మరియు చింతకుంట గ్రామ రైతులు పాల్గొన్నారు



## మానేరు అలయన్స్ ఇంటర్నేషనల్ క్లబ్ నూతన కార్యవర్గం పదవీ స్వీకారం

కరీంనగర్ టౌన్, జూలై 16, (జనం సాక్షి )
కరీంనగర్‌లో మానేరు అలయన్స్ ఇంటర్నేషనల్ క్లబ్ నూతన కార్యవర్గం పదవీ స్వీకార మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులు తమ బాధ్యతలను స్వీకరించి, సమాజ సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా చేపట్టేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బత్తిని శ్రీనివాస్ అధ్యక్షులుగా, గుగ్గిళ్ల సత్యం కార్యదర్శిగా, కె. అంజయ్య కోశాధికారిగా, ఎం.ఏ. ఖుద్దూస్ ప్రజా సంబంధాల అధికారిగా, హర్జీత్ సింగ్ ఉపాధ్యక్షులుగా బాధ్యతలు స్వీకరించారు. అలాగే డా. శ్రీనివాస్ ఇంటర్నేషనల్ డైరెక్టర్‌గా, కె. మహేష్ గవర్నర్‌గా, విద్యాసాగర్ రెడ్డి, డిస్ట్రిక్ పి ఆర్ ఓ శ్యామ్,పూర్వ జిల్లా గవర్నర్ (పిడిజి)గా కార్యక్రమానికి హాజరై నూతన కార్యవర్గానికి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా క్లబ్ సభ్యులు నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలియజేస్తూ, సేవా కార్యక్రమాల ద్వారా సమాజానికి మరింత చేరువ కావాలని ఆకాంక్షించారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన నిర్వాహకులకు, పాల్గొన్న సభ్యులందరికీ ధన్యవాదాలు తెలిపారు. నూతన కార్యవర్గం సమాజ సేవలో విశేష విజయాలు సాధించాలని పలువురు ఆకాంక్షించారు.



## ఉచిత చేప-రొయ్య పిల్లల పథకాన్ని రద్దు చేయొద్దు టీఎంకేఎంకేఎస్

### జూలై 20న కలెక్టరేట్ల ముందు రాష్ట్రవ్యాప్త ధర్నాలకు పిలుపు

కరీంనగర్ టౌన్, జూలై 16, ( జనం సాక్షి)
తెలంగాణలో ఉచిత చేప?రొయ్య పిల్లల పంపిణీ పథకాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ రద్దు చేయవద్దని తెలంగాణ మత్స్యకారులు మత్స్య కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లెల్లెల బాలకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్ల సాధన కోసం జూలై 20న రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కలెక్టరేట్ల ఎదుట భారీ ధర్నాలు నిర్వహించనున్నట్లు ప్రకటించారు. గురువారం కరీంనగర్‌లోని ముకుందలాల్ మిశ్రా భవన్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, 2026-27 సంవత్సరానికి ఉచిత చేప?రొయ్య పిల్లల కొనుగోలుకు అవసరమైన నిధులను నేరుగా ప్రతి మత్స్య సహకార సంఘం బ్యాంకు ఖాతాలో జమ చేయాలని కోరారు. గత 12 సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న 986 మంది మత్స్యకార కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా, బీమా క్లెయిమ్‌లను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మత్స్యకారుల ప్రమాద బీమా మొత్తాన్ని రూ.20 లక్షలకు పెంచాలని, జూలై 16 నుంచి 20 వరకు రాష్ట్రవ్యాప్తంగా బైక్ ర్యాలీలు, ప్రచార కార్యక్రమాలు నిర్వహించి, జూలై 20న కలెక్టరేట్ల వద్ద జరిగే ధర్నాలను విజయవంతం చేయాలని మత్స్యకారులు, సొసైటీ సభ్యులకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు మద్రి శశికళ, జిల్లా నాయకులు మాటూరి దేవేందర్, అంకర్ల నాగేష్, సొతాకారి సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరు డీఏలు ఎప్పుడు ఇస్తారు:ఎస్టీయు జిల్లా అధ్యక్షులు రేవోజు సదానందం

రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి జూలై 16 (జనంసాక్షి)
కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు అన్యాయానికి,వంచనకు గురువుతున్నారని ఎస్టీయు రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు రేవోజు సదానందం ,జిల్లా ప్రధాన కార్యదర్శి మొగిలి లక్ష్మణ్ అన్నారు. గురువారము వారు వేములవాడలో మాట్లాడుతూ ఇప్పటి వరకు ప్రభుత్వం తొమ్మిది డిఏలలో మూడు మాత్రమే ఇచ్చిందన్నారు. మిగిలిన ఆరు డిఎలు పెండింగ్ లో ఉన్నాయని, ఇచ్చిన డిఎలు ఒక్కొక్కటి 12,17,23 విడతలుగా ఇస్తామని ఉత్తర్వులు ఇచ్చారని వాపోయారు. ఆ ఉత్తర్వుల ప్రకారం ప్రతినెల బిల్లు చేయడం,ఎస్టిఒ లో ఇవ్వడం తప్పితే ఇంతవరకు కాంప్లెక్స్ లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు ఒక్క రూపాయి కూడా





విడుదల కాలేదన్నారు. ఆరు డిఎలు ఎప్పుడు విడుదల చేస్తారని, విడుదల చేసిన డిఎలకు డబ్బులు ఎప్పుడు చెల్లిస్తారని వారు ప్రశ్నించారు. నిరంతర దరల పెరుగుదల,ప్రభుత్వ పథకాలకు అనర్హులుగా ప్రకటించిన ఉద్యోగ, ఉపాధ్యాయులు కేవలం జీతం మీద ఆధారపడి జీవనం సాగిస్తున్న వారికి వెంటనే పెండింగ్ బిల్లులు అన్ని చెల్లించాలని, డిఎలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# కాళేశ్వరం ఉన్నా.. కరువు ఎందుకు..?

**- ప్రాజెక్టుల నిర్వహణలో సర్కారు విఫలం**

**- గోదావరి పారినా గడప దాటని సాగునీరు**

**- బీఆర్ఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి చిరుమల్ల రాకేష్ కుమార్**




**పెద్దపల్లి,జూలై 16(జనంసాక్షి) :** రాష్ట్రవ్యాప్తంగా వర్షాభావ పరిస్థితులతో రైతాంగం అల్లాడుతుంటే, కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ప్రాజెక్టుల నిర్వహణను పూర్తిగా విస్మరించిందని బీఆర్ఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ చిరుమల్ల రాకేష్ కుమార్ ధ్వజమెత్తారు. గురువారం పెద్దపల్లి ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ,కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే జిల్లాలో సాగునీటి సంక్షోభం తీవ్రరూపం దాల్చిందని ఆందోళన వ్యక్తం చేశారు. గత ఏడాది ఇదే సమయానికి జిల్లాలో 2.79 లక్షల ఎకరాల్లో సాగు జరగగా,ఈసారి అది కేవలం 12 వేల ఎకరాలకే పరిమితమైందని రాకేష్ కుమార్ గణాంకాలతో సహా వివరించారు. డీ-83, డీ-86 కాలువల ద్వారా నీటి సరఫరా నిలిచిపోవడం,ఎల్లమ్మ చెరువుతో సహా జిల్లాలోని పలు చెరువులు ఎండిపోయి భూగర్భ జలాలు అడుగంటడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని ఆయన విమర్శించారు. 20 టీఎంసీల సామర్థ్యం ఉన్న శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టులో ప్రస్తుతం కేవలం 7 టీఎంసీల నీరు మాత్రమే ఉందని, ఇది తాగునీటి అవసరాలకే సరిపోని దుస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. గోదావరిలో లక్షలాది క్యూసెక్కుల నీరు వృథాగా సముద్రంలోకి వెళు తున్నా,వాటిని ఒడిసిపట్టడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. గత ప్రభుత్వం నిర్మించిన మిషన్ కాకతీయ,మిషన్ భగీరథ,కాళేశ్వరం ప్రాజెక్టులు అందుబాటులో ఉన్నా,నేడు సరైన నిర్వహణ లేక ప్రాజెక్టులు వెలవెలబోతున్నాయని ఆరోపించారు. సమీపంలోనే గోదావరి ప్రవహిస్తున్నా,కన్నెపల్లి పంప్‌హౌస్ ద్వారా అన్నారం,సుందిళ్ల బ్యారేజీలను నింపి,ఎల్లంపల్లికి నీటిని తరలించడంలో ప్రభుత్వం విఫలమైందని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడుస్తున్నా పత్తిపాక రిజర్వాయర్ పనులు ప్రారంభించకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అవినీతిలో కూరుకుపోయి, ముఖ్యమంత్రి,మంత్రులు అభివృద్ధిని పక్కనపెట్టి పదవుల పంపకాల పంచాయతీల్లోనే మునిగిపోయారని దుయ్యబట్టారు. రక్తం చిందితే పంటలు పండుతాయి అని ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలపై ఆయన స్పందిస్తూ,పంటలు పండుతాయి అనుకుంటే,ఎవరి రక్తం వాడాలో ప్రజలే నిర్ణయిస్తారు అంటూ తీవ్ర హెచ్చరికలు జారీ చేసిన రాకేష్ కుమార్,రైతు భరోసా,సన్న బియ్యం బోనస్,ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి హామీలపై ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సమస్యను పరిష్కరించడంలో ప్రభుత్వం మొండి వైఖరి వీడకపోతే,రైతుల పక్షాన కన్నెపల్లి పంప్‌హౌస్‌ను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ మీడియా సమావేశంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ఉప్పు రాజ్ కుమార్,మాజీ వైస్ చైర్మన్ మోబిన్,మాజీ కౌన్సిలర్ స్వామి, మేకల కుమార్ యాదవ్,కర్రె దేవేందర్ రెడ్డి,ఉప్పు శివ కుమార్,పోసాని శ్రీనివాస్ యాదవ్,బోయిని మనోజ్,కంచి నాగరాజు, పాయిలి కిరణ్ తదితర నాయకులు పాల్గొన్నారు.



# పదవ వార్డుపై ప్రత్యేక దృష్టి

**- ఎమ్మెల్యే విజయ రమణారావు సహకారంతో మరింత అభివృద్ధి చేస్తా**

**- మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ అంతటి పుష్పలత**

**సుల్తానాబాద్,జూలై 16(జనంసాక్షి) :** ప్రభుత్వ విప్,పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు సహకారంతో 10వ వార్డును మరింత అభివృద్ధి చేస్తానని మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ అంతటిపుష్పలత స్పష్టం చేశారు. గురువారం ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా సుల్తానాబాద్ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ అంతటి పుష్పలత పదవ వార్డు కౌన్సిలర్‌గా బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి వార్డు అభివృద్ధితో పాటు ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు. ఇటీవల 10 వార్డులో ప్రజలకు ఇబ్బందిగా మారిన సమ స్యలపై దృష్టి సారించిన కౌన్సిలర్ రహదారులకు అడ్డంగా పెరిగిన చెట్లను తొలగించడం, అలాగే నిరంతర విద్యుత్ కు ఆటంకం కలిగించే చెట్లను తొలగించి ప్రజల ప్రశంసలు అందుకుంటున్నారు. సమస్యలు ఎక్కడ ఉన్నా స్వయంగా పరిశీలించి పరిష్కారానికి చర్యలు తీసుకోవడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తాగునీరు వంటి మౌలిక వసతుల కల్పనకు నిరంతరం కృషి చేస్తూ వార్డును ఆదర్శంగా తీర్చి దిద్దడమే తన లక్ష్యమని అంతటి పుష్పలత తె లిపారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రభుత్వ విప్,పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఆశీస్సులతో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతానని పేర్కొన్నారు.

# కళ్యాణకట్టలో భక్తుల నుంచి అదనపు వసూళ్లు చేస్తే చర్యలు తప్పవు

**- రూ.50 టికెట్ మాత్రమే.. యూనిఫాం, ఐడీ కార్డులు తప్పనిసరి..**

**- భక్తులతో నేరుగా మాట్లాడి సమస్యలపై ఆలయ ఈవో రమాదేవి ఆరా..**

**- అదనపు డబ్బులు చెల్లించొద్దని బోర్డులు**



**వేములవాడ,జూలై 16 (జనంసాక్షి):** వేములవాడ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం కళ్యాణకట్టలో భక్తుల నుంచి అదనపు డబ్బులు వసూలు చేస్తున్నారనే ఆరోపణల నేపథ్యంలో ఆలయ ఈవో రమాదేవి గురువారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ముందస్తు సమాచారం లేకుండా కళ్యాణకట్టకు చేరుకున్న ఈవో క్షేత్రస్థాయిలో పరిస్థితులను పరిశీలించి భక్తులతో నేరుగా మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. తలనీలాలు సమర్పించుకునేందుకు వచ్చిన భక్తులను అదనపు డబ్బులు ఎవరైనా డిమాండ్ చేస్తున్నారా, ఎలాంటి ఇబ్బందులు ఎదురవుతున్నాయా అని అడిగి వివరాలు నమోదు చేసుకున్నారు. అనంతరం అక్కడ విధులు నిర్వహిస్తున్న నాయి బ్రాహ్మణులను ఒక్కొక్కరిని వీడియో రికార్డింగ్ ద్వారా ఇంటర్వ్యూ చేసి వారి వివరాలు సేకరించారు. వేతనాలు సక్రమంగా అందుతున్నాయా, కాంట్రాక్టర్ ద్వారా కల్పిస్తున్న సౌకర్యాలపై ఆరా తీశారు. కళ్యాణకట్ట నిర్వహణ కాంట్రాక్టర్‌కు ప్రతి సిబ్బందికి యూనిఫాం, గుర్తింపు కార్డులు తప్పనిసరిగా ఇవ్వాలని ఈవో ఆదేశించారు. కార్మికులకు సకాలంలో వేతనాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. భక్తుల నుంచి తలనీలాల కోసం అదనపు డబ్బులు డిమాండ్ చేయడం లేదా వసూలు చేయడం ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని స్పష్టం చేశారు. అలాంటి ఘటనలు నిర్ధారణ అయితే సంబంధిత వ్యక్తులపై కఠిన చర్యలతో పాటు అవసరమైతే కాంట్రాక్టును రద్దు చేసి బ్లాక్‌లిస్ట్‌లో చేర్చుతామని హెచ్చరించారు. భక్తుల్లో అవగాహన కల్పించేందుకు కళ్యాణకట్టలో తలనీలాల టికెట్ ధర రూ.50 మాత్రమే,అలాగే నాయి బ్రాహ్మణులకు అదనపు డబ్బులు చెల్లించవద్దు, అదనపు వసూళ్లు శిక్షార్హమైన నేరం అనే బోర్డులను ఏర్పాటు చేయించారు. మైక్ ద్వారా నిరంతరం ప్రకటనలు చేసేలా అధికారులను ఆదేశించారు. కళ్యాణకట్టలో నగదు వసూళ్లపై ప్రత్యేక నిఘా ఉంచేందుకు ఇద్దరు సిబ్బందిని నియమించాలని, ప్రాంగణమంతా సీసీ కెమెరాల పర్యవేక్షణలో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఈవో సూచించారు. కెమెరాల పనితీరును ఎప్పటికప్పుడు తనిఖీ చేయడంతో పాటు ఫుటేజీ ఆధారంగా ఫిర్యాదులను పరిశీలించి నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. తనిఖీల అనంతరం నిర్వహణ అధికారులతో సమీక్ష నిర్వహించిన ఈవో, భక్తులకు మర్యాదపూర్వకంగా, పారదర్శకంగా సేవలు అందించాలని ఆదేశించారు. ఆలయానికి వచ్చే ప్రతి భక్తుడికి ఇబ్బందుల్లేని సేవలు అందించడమే దేవస్థానం లక్ష్యమని, ఎవరైనా అదనపు డబ్బులు వసూలు చేసినట్లు గమనిస్తే వెంటనే దేవస్థానం అధికారులకు సమాచారం ఇవ్వాలని భక్తులను కోరారు. ఈ తనిఖీల్లో దేవస్థానం డీఈవో నవీన్ కుమార్, పర్యవేక్షకులు శ్రీనివాస్ శర్మ, నరేందర్, శివసాయి,ఏఈ రామకృష్ణారావు, స్థానిక పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు

**- ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేసిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**



**వేములవాడ, జూలై 16 (జనంసాక్షి):** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం 28 మంది లబ్ధిదారులకు 10 లక్షల 99 వేల విలువ గల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విప్ మాట్లాడుతూ, ఆర్థిక ఇబ్బందులతో వైద్య చికిత్సలు పొందలేని నిరుపేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతో ఉపయోగంగా మారిందన్నారు. ప్రజలు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొన్నా ప్రభుత్వం అండగా నిలుస్తుందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందేలా కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రూరల్ మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు, మాజీ సర్పంచ్ లు, ఉప సర్పంచ్ లు, కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.

## 19న సింగరేణి సేవా సమితి నేతృత్వంలో..

**- ఆయుర్వేద డాక్టర్ విశ్వనాథ మహర్షి వైద్య సేవలు..**

**గోదావరిఖని, జనంసాక్షి:** సింగరేణి సేవా సమితి ఆర్జీ-1 ఆధ్వర్యంలో ఆయుర్వేద స్పెషలిస్టు డాక్టర్ విశ్వనాథ మహర్షి, హైదరాబాదు మాత రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరాన్ని ఆర్‌సీఓఏ క్లబ్‌లో ఈ నెల 19న (ఆదివారం) ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు నిర్వహించనున్నారు. ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరాన్ని ఆయుర్వేద స్పెషలిస్టు ప్రత్యేకించి వివిధ వ్యాధులకు, ఆనారోగ్య సమస్యలకు,చర్మవ్యాధులకు, మోకాళ్ళ నొప్పులకు, గుండె దడ, బిపి, షుగర్, థైరాయిడ్, మలబద్ధకం, అజీర్ణం,పక్షవాతం,అస్తమా,స్త్రీలకు సంబంధించిన వ్యాధుల నివారణ కోసం వైద్య శిబిరం ఉచితంగా నిర్వహించనున్నారు. మందులకు నామమాత్రపు వెల తీసుకొనున్నారు. వివరాలకు డాక్టర్ విశ్వనాథ మహర్షి, అయుర్వేద స్పెషలిస్టు సెల్ నెం 9849574706లో సంప్రదించగలరు. ఈ అవకాశాన్ని సింగరేణి ఉద్యోగస్తులు,వారి కుటుంబ సభ్యులు, సింగరేణి ప్రభావిత,పారిశ్రామిక ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సింగరేణి అధికార ప్రతినిధి ఒక ప్రకటనలో తెలిపారు.

### సీఈఐఆర్ ద్వారా గుర్తించిన, 5 పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను

## యజమానులకు అప్పగించిన సుల్తానాబాద్ పోలీసులు

**- ఆదర్శంగా నిలుస్తున్న సుల్తానాబాద్ పోలీసులు**




**సుల్తానాబాద్,జూలై 16(జనంసాక్షి) :**
సుల్తానాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లకు సంబంధించి బాధితులు చేసిన ఫిర్యాదుల మేరకు, సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ సీ,యి,ఐ ఆర్ పోర్టల్ ద్వారా సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి గుర్తించిన,5 మొబైల్ ఫోన్లను గురువారం,సుల్తానాబాద్ సీఐ పొన్నమనేని రంజిత్ రావ్,ఎస్ఐ చంద్రకుమార్, సెల్ఫోన్ యజమానులకు, స్థానిక సర్కిల్ కార్యాలయంలో అప్పగించారు.ఈ సందర్భంగా సీ,ఐ పొన్నమనేని, రంజిత్ రావు మాట్లాడుతూ, మొబైల్ ఫోన్ పోగొట్టుకున్న వెంటనే సమీప పోలీస్ స్టేషన్లో లేదా, సీ ఈ ఐ ర్ పోర్టల్ ద్వారా ఫిర్యాదు నమోదు చేయాలని, తద్వారా ఫోన్ను గుర్తించి తిరిగి పొందే అవకాశం ఉంటుందని సూచించారు. ప్రజలు తమ మొబైల్ ఫోన్ల ఐ ఎం ఈ ఐ,నంబర్ను భద్రంగా నమోదు చేసుకోవాలని, మొబైల్ ఫోన్ పోయిన వెంటనే పోలీసులను సంప్రదించాలని సూచించారు.మొబైల్ ఫోన్లను గుర్తించడంలో కీలకపాత్ర పోషించిన కానిస్టేబుల్ అరుణ్ కుమార్, ను సిఐ రంజిత్ రావు అభినందించారు.

## రైతులు ఆరు తడి పంటలు సాగు చేయాలి

**- ఏడిఏ ప్రియదర్శిని**



**రామడుగు(జనంసాక్షి):**
వర్షభావ పరిస్థితులలో రైతులు ఆరు తడి పంటలు సాగు చేయాలని చొప్పదండి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు ప్రియదర్శిని సూచించారు. మండలంలోని షానగర్ గ్రామంలో ప్రత్యామ్నాయ పంటల సాగుపై అవగాహన కార్యక్రమాన్ని సర్పంచ్ గునుకొండ శైలజ అశోక్ అధ్యక్షతన నిర్వహించగా ముఖ్యఅతిథిగా ఆమె హాజరై మాట్లాడుతూ ప్రస్తుత వాతావరణం వర్షాభావ పరిస్థితులు ఉన్నాయని ఎల్నినో ప్రభావం వలన సాధారణ వర్షపాతం కంటే తక్కువ వర్షపాతం నమోదయిందని అధిక ఉష్ణోగ్రతలు నమోదు అవ్వుతున్నాయని ఈ ప్రభావం పంటల సాగు పైన చూపెడుతుందని తెలియజేశారు. కావున రైతు సోదరులందరూ వరి పంటను నీటిపారుదల సౌకర్యం ఉన్న భూములలోనే సాగు చేయాలని తెలిపారు. అందువల్ల తక్కువకాల పరిమితి గల నీటి ఎద్దడిని తట్టుకునే పంటలను సాగు చేయాలని కందులు ,పెసలు మినుములు రాగులు, సజ్జలు, నువ్వులు లాంటి పప్పు ధాన్య నూనెగింజల పంటలను, కూరగాయలను సాగు చేసుకోవాలని సూచించారు. నీటి యాజమాన్య పద్ధతులు పాటించి నీటిని వృధాగా పోకుండా ఉండేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చిరుత అంజయ్య, మండల వ్యవసాయ అధికారి ప్రభావతి, వ్యవసాయ విస్తరణ అధికారి అర్చన ,పంచాయతీ కార్యదర్శి, మధుసుధన్ మాజీ సర్పంచ్లు గునుకొండ అశోక్ కుమార్, సైన్ల నర్సింగ్, వార్డు సభ్యులు పెంటీ శంకర్, పార్లపల్లి శంకర్ చిరుత రమేష్,ఎడ్ల మోహన్, మినుకుల తిరుపత్ ,పాలు శ్రీను, కొత్త కుమారస్వామి, సైండ్ల రామచంద్రం, సైండ్ల మల్లారెడ్డి, రాజమౌళి, హరీశ్, రైతు సోదరులు పాల్గొన్నారు.



## కరెంటు లేక ఎండుతున్న పంటలు..

**- రోడ్డెక్కిన కోనరావుపేట రైతాంగం**

**- నాణ్యమైన విద్యుత్ ఇవ్వాలంటూ నిజామాబాద్, కనగర్తి రైతుల ఆందోళన**

**కోనరావుపేట(జనంసాక్షి):**
నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేస్తూ కోనరావుపేట మండలంలోని నిజామాబాద్, కనగర్తి గ్రామాల రైతులు గురువారం ప్రధాన రహదారిపై బైఠాయించారు. కరెంటు లేక వరి నాట్ల సమయంలో పంటలు ఎండిపోతున్నాయని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారుల నిర్లక్ష్యం వల్లే ఈ పరిస్థితి వచ్చిందని, కరెంటు కష్టాలతో పాటు మార్కెట్లో ఎరువులు కూడా సకాలంలో దొరకడం లేదని మండిపడ్డారు. రైతుల ఆకస్మిక ధర్నాతో కిలోమీటర్ల మేర వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. పోలీసులు నచ్చజెప్పే ప్రయత్నం చేసినా, ఉన్నతాధికారులు వచ్చి హామీ ఇచ్చే వరకు కదిలేది లేదని రైతులు భీష్మించుకు కూర్చున్నారు.

## రైతు సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం

**- రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**-మార్కెట్ యార్డ్ లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన**



**కోనరావుపేట(జనంసాక్షి):**
కొనరావుపేట మండలంలోని నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్ యార్డ్లో రూ.51 లక్షలతో పలు అభివృద్ధి పనులను రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన నిర్వహించారు.అనంతరం 38 మంది లబ్ధిదారులకు రూ.15 లక్షల 46 వేల విలువ గల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలో ఇతర రాష్ట్రాలకు తెలంగాణ ఆదర్శం ఇటీవల తమిళనాడు ముఖ్యమంత్రి గా ప్రమాణ స్వీకారం చేసిన విజయ్ తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకం పై, కేరళ ముఖ్యమంత్రి మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం పై మొదటి సంతకం చేశారని అన్నారు.రాష్ట్రంలో కుల గణన చేసిన తర్వాత నరేంద్ర మోదీ దిగి వచ్చి దేశంలో జనగణ కార్యక్రమాన్ని చేపట్టారని అన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం 5 లక్షలు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఇందిరమ్మ ఇళ్లు మంజూరు విషయంలో కుల మతాలకు, పార్టీలకు అతీతంగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తున్నామని గతంలో బేస్ మెంట్, గోడలు కట్టుకుని ఉన్నా వారికి కూడా ఇందిరమ్మ ఇళ్లు కింద ఆర్థిక సహాయం అందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారని అన్నారు.త్వరలో అమలు చేయనున్న ఇందిరమ్మ భీమా పథకం దేశంలో, ప్రపంచంలో ఎక్కడా లేదని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం అప్పుల్లో ఉన్నా ఇక్కడ పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు. రేషన్ కార్డు ఉన్న వారి అందరికీ సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని, రైతు రుణ మాఫీ చేశామని, రైతు భరోసా అందిస్తున్నామని వెల్లడించారు. మహిళలకు వడ్డీ లేని రుణాలు ఇస్తున్నామని తెలిపారు. రహదారి నిర్మాణంతో పాటు అవసరమైన చోట్ల బ్రిడ్జిల నిర్మాణానికి కూడా ప్రభుత్వం పూర్తి స్థాయిలో నిధులు సమకూరుస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, ఆత్మ కమిటీ చైర్మన్ ముస్కు ముకుంద రెడ్డి, నిజామాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మేకల ప్రభాకర్ రెడ్డి మందాల లింబయ్యసర్పంచ్ సింగం శ్రీహరి, ఉప సర్పంచ్ రాజు, మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు బోయిని దేవరాజు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మానుక సత్యం, ఫ్యాక్స్ చైర్మన్ బండ నర్సయ్య, నాయకులు ఫిరోజ్ పాషా, చేపూరి గంగాధర్, నాలుక సత్యం. కర్రోళ్ల భాస్కర్. పలు గ్రామాల సర్పంచులు. మాజీ సర్పంచులు. మాజీ ఎంపీటీసీలు. కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## సైబర్ డిపార్ట్మెంట్ నిర్లక్ష్యం తో పెరుగుతున్న నేరాలు

**మహమ్మద్ రఫీక్ ఆరోపణ**



**సుల్తానాబాద్,జూలై 16(జనంసాక్షి) :**
సైబర్ డిపార్ట్మెంట్ నిర్లక్ష్యంతో సైబర్,నేరాలు పెరుగుతున్నాయని సుల్తానాబాద్ పట్టణానికి చెందిన మహమ్మద్ రఫీక్ ఆరోపించారు.ఈ సందర్భంగా మహమ్మద్ రఫీక్ మాట్లాడుతూ ఈనెల 14,న సుల్తానాబాద్ పట్టణానికి చెందిన మహ్మద్ రఫీక్ అను నేను నా భార్య , అకౌంట్ నుండి 90,000 ల,రూపాయలు తమకు తెలియకుండానే,వేరే ఇతర వ్యక్తికి,ట్రాన్స్ఫర్ జరిగిపోయింది. వెంటనే, సైబర్ పోర్టల్ 1930 కీ ఫిర్యాదు కూడా చేశానని తెలిపారు.వెంటనే కేసు రిజిస్ట్రేషన్ చేశారు, కానీ డబ్బులు ట్రాన్స్ఫర్ అయినటువంటి అకౌంట్ మాత్రం ఫ్రిజ్ చేయకపోవడంతో, సైబర్ డిపార్ట్మెంట్ నిర్లక్ష్యం వల్లే తిరిగి మా డబ్బులు మాకు రికవరీ కాకుండా పోయాయని మహమ్మద్ రఫీక్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటివరకు కూడా, అకౌంట్ ఫ్రిజ్ చేయలేదు. క్రైమ్ నెంబర్,33707260033288 ద్వారా కేసు నమోదు చేశారు.ప్రజలు సైబర్ డిపార్ట్మెంట్ పై పూర్తిగా నమ్మకం పెట్టుకోకుండా తమకుతామే భద్రత కలిపించుకోవాలనీ, ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, మహ్మద్ రఫీక్ సూచించారు.

### మంచిరామి ఎంపీపీఎస్ పాఠశాల విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్సుల పంపిణీ



**సుల్తానాబాద్,జూలై 16 (జనంసాక్షి) :**
మండలం లోని మంచిరామి గ్రామ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఎంపీపీ ఎస్,లో బెస్ట్ రన్నర్స్ సంస్థ సహకారంతో విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్సులను పంపిణీ చేశారు. గ్రామ సర్పంచ్ ఉప్పు లక్ష్మి ఆధ్వర్యంలో విద్యార్థులకు క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించి, ప్రతిభను ప్రోత్సహించే ఉద్దేశంతో స్పోర్ట్స్ డ్రెస్సులను అందజేశారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంత విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తిని పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. బెస్ట్ రన్నర్,సంస్థ అందించిన సహకారాన్ని అభినందించారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి ఆరెపల్లి రాజయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు, గ్రామ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎల్ నినో ప్రభావం పై మండలంలో అవగాహన సదస్సులు

**- ఆరుతడి పంటలపై రైతులు దృష్టి సారించాలి**

**మండల వ్యవసాయ అధికారిని పైడితల్లి**



**సుల్తానాబాద్,జూలై 16 (జనంసాక్షి)**
ఎల్ నినో ప్రభావంతో, రైతులు ముఖ్యంగా, ఆరుతడి పంటల పై దృష్టి సారించాలని మండల వ్యవసాయ అధికారిని పైడితల్లి స్పష్టం చేశారు. గురు వారం భూపతి పూర్, అల్లిపూర్,చిన్న కల్వల, కదంబాపూర్, కందునూరు పల్లె గ్రామ పంచాయతీ లలో రైతులకు ఎల్ నినో ప్రభావం పై, పలు గ్రామాలలో రైతులకు,అవగాహన కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారిని పైడితల్లి ఆధ్వర్యంలో నిర్వహించారు. భూపతి పూర్ గ్రామ పంచాయతీ లో మండలవ్యవసాయ అధికారి పైడితల్లి రైతులనుద్దేశించి మాట్లాడుతూ “ ప్రస్తుత వర్షాభావ పరిస్థితులకు కారణమైన ఎల్ నినో ప్రభావం పై రైతులకు అవగాహన కల్పించారు. వరి కాకుండా ప్రత్యామ్నాయ పంటలు గా సాగు చేయడానికి ఆయిల్ పామ్, లేదా ఆరుతడి పంటలైన కంది, పెసర, మినుము,ఆముదం తృణధాన్యాల వైపు మొగ్గ చూపాలని” కోరారు. భూగర్భ జలాలు ఇంకా క్షీణ దశకు చేరుకునే అవకాశం ఉన్నందున రైతు పంట ప్రణాళికను తగ్గించుకోవాలని 4 ఎకరాలు వరి వేసే రైతు 1 ఎకరానికి ప్రణాళికలు సిద్ధ చేసుకోవాలని మిగిలిన విస్తీర్ణం ఆరుతడి పంటలు సాగు చేయాలని సూచించారు.ఇరిగేషన్ ఏ ఈ స్వాతి మాట్లాడుతూ, ప్రాజెక్టు లన్ని అడుగంటి పోయినందున,రైతులు ఉన్న నీటి వసతి ఇంకా క్షీణించే అవకాశం ఉందని , ఆరుతడి పంటలే మేలని స్పష్టం చేశారు.కార్యక్రమం లో భూపతిపూర్ గ్రామ సర్పంచ్ పోచంపల్లి చిన్నయ్య,సింగిల్ విండో డైరెక్టర్ బక్కయ్య,వ్యవసాయ విస్తరణ అధికారి ఆనంద్ రావు వివిధ గ్రామాలలో గ్రామ సర్పంచులు వ్యవసాయ విస్తరణ అధికారులు రవితేజ,దేవరకొండ ప్రశాంత్,రాజు,అనూష,పంచాయతీ కార్యదర్శులు రైతులు పాల్గొన్నారు.



# సింగరేణికి గనులు రాకపోవడానికి బీజేపీ కారణం..

**- కొత్త గనులు సింగరేణికే కేటాయించాలి..**

**- 12వ వేజ్‌బోర్డు వెంటనే ఏర్పాటు చేయాలి..**

**- కార్మికుల డిమాండ్‌లను పరిష్కరించకుంటే సమ్మెకు పిలుపునిస్తాం..**

**- ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్..**



**గోదావరిఖని, జనంసాక్షి:**
సింగరేణికి కొత్త గనులు రాకపోవడానికి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కారణమని గుర్తింపు సంఘం ఏఐటియుసి ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ కొరిమి రాజ్‌కుమార్ ఆరోపించారు.గురువారం సింగరేణి ఆర్జీ వన్ ఏరియా ఓసిపి-5 లో జరిగిన గేట్ మీటింగ్‌లో ఆయన మాట్లాడుతూ, తాడిచర్ల 2 బొగ్గు బ్లాక్ కోసం తొలి ఉద్యమాన్ని ఏఐటియుసి చేపట్టిందని,2012లో అన్ని కార్మిక సంఘాలను ఏకం చేసి సేవ్ సింగరేణి పేరు తో ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి ఆ బ్లాక్ ను సింగరేణికి కేటాయించేందుకు కృషి చేశామని గుర్తు చేశారు.ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం సింగరేణికి కొత్త బొగ్గు బ్లాకులు కేటాయించకుండా ప్రైవేటు సంస్థలకు ప్రాధాన్యం ఇవ్వడం వల్ల ప్రభుత్వ రంగ సంస్థ అయిన సింగరేణి నష్టపోతోందని ఆయన విమర్శించారు. కార్మికుల హక్కుల కోసం,సంస్థ పరిరక్షణ కోసం ఏఐటియుసి ఎల్లప్పుడూ ముందుంటుందని స్పష్టం ఆయన చేశారు.ఏఐటియుసి నాయకులు గుర్రం ప్రభుదాస్,మడ్డి ఎల్లాగౌడ్, కవ్వంపల్లి స్వామి, రంగు శ్రీను మాట్లాడగా,నాయకులు మాదన మహేష్, బోగ సతీష్‌బాబు, గండి ప్రసాద్,ఎడవెల్లి రాజిరెడ్డి, సదయ్య, ఉదయభాను, రవిందర్, నర్మద, అంజన్న, మడ్డి కిరణ్, పాపన్న, పరుశురాం, శ్రీనివాస్, సురేష్, పర్లపెల్లి రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలి..

**- నగరపాలక సంస్థ మేయర్ మహంకాళి స్వామి..**



**గోదావరిఖని, జనంసాక్షి:**
పురోగతిలో ఉన్న పలు అభివృద్ధి పనులను పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ విభాగం,మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగం అధికారులతో కలిసి గురువారం రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి పరిశీలించారు.ఈ సందర్భంగా పలువురు కార్పొరేటర్లు దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను కూడా క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ప్రశాంత్‌నగర్‌లో ఒక వీధిలో డ్రైనేజ్ లేక ప్రజలు ఇబ్బంది పడుతున్న విషయం దృష్టికి తీసుకురాగా సెంట్రల్ అండర్ గ్రౌండ్ డ్రైనేజ్‌తో పాటు రోడ్డు నిర్మాణం కూడా చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.అలాగే శ్రీనగర్‌కాలనీలో కూడా అత్యవసరంగా కల్వర్ట్ నిర్మాణానికి చర్యలు తీసుకోవలసిందిగా ఆదేశాలు జారీ చేశారు. అమృత్ జలాశయాల పునరుజ్జీవన పథకంలో భాగంగా మల్కాపూర్ చెరువులో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. వర్షాకాలం దృష్ట్యా పనుల్లో వేగం పెంచాలని యంత్రాలు,పని వాళ్ళను ఎక్కువ సంఖ్యలో వినియోగించి త్వరితగతిన పనులు పూర్తి చేయాలని పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ విభాగం అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.త్వరలో అభివృద్ధి పనుల శంఖుస్థాపన కార్యక్రమం నిర్వహిశీచడానికి న్యూపోరట్‌పల్లిలో స్థల పరిశీలన చేశారు.ఈ సందర్భంగా ఆయన వెంట కార్పొరేటర్లు వడ్లూరి రవి, వెంగళబాపు, నాయకులు భరత్‌గౌడ్, అభిషేక్, నగర పాలక సంస్థ టి పిఎస్ నవీన్, ఎఇ తేజస్విని,పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ విభాగం ఎఇలు మౌనిక, మనోజ్, కాంట్రాక్ట్ సంస్థల ప్రతినిధులు కృపాకర్‌రావు తదితరులు ఉన్నారు.

# శ్మశాన వాటికను అభివృద్ధి చేయండి..

**- రూపాయికి అంత్యక్రియల పథకాన్ని ప్రారంభించాలి..**

**- 'ఖని' శ్మశాన వాటికను సందర్శించిన సీపీఐ శ్రేణులు..**



**గోదావరిఖని, జనంసాక్షి:**
భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నగర సమితి ఆధ్వర్యంలో రామగుండం కార్పొరేషన్ పరిధిలోని స్మశాన వాటికను గురువారం సందర్శించారు.ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గోశిక మోహన్, సిపిఐ నగర కార్యదర్శి కే.కనకరాజ్, సిపిఐ ఫ్లోర్ లీడర్ మార్కపురి సూర్య మాట్లాడుతూ రామగుండం కార్పొరేషన్ పరిధిలోని స్మశాన వాటిక అభివృద్ధికి నోచుకోక చనిపోయిన వారిని తీసుకొచ్చే క్రమంలో వారితో వచ్చేవారే చనిపోయే పరిస్థితులు ఇక్కడ ఏర్పడుతున్నాయని అన్నారు. అభివృద్ధి చేయాల్సిన పాలకులు అభివృద్ధి పేరిట రోడ్డును తవ్వి ఇప్పటివరకు రోడ్డు వేయలేదని ఆరోపించారు. గంగానగర్ ఫ్లైఓవర్ నుండి స్మశాన వాటిక వరకు స్మశానం లోపల కూడా విద్యుత్ దీపాలు లేక వచ్చి పోయేవారు తీవ్ర ఇబ్బందులకు గురికావడం జరుగుతుందని అన్నారు.గతంలో రెండుమూడు పంపులు ఉన్న పరిస్థితుల్లో ఇప్పుడు ఆ పంపులన్నీ మరుగునపడిపోయి వాటిని మరల పునరుద్ధరించే పరిస్థితుల్లో లేకపోవడం బాధాకరమని దుయ్యబట్టారు.స్మశాన వాటిక మొత్తం చెట్ల పొదలతో చెత్తాచెదారంతో పాములు ఉండే పరిస్థితులు ఉన్నందున శానిటేషన్ విభాగం వెంటనే స్మశాన వాటికను శుభ్రపరచాలని డిమాండ్ చేశారు. స్మశాన వాటికలో ఏలాంటి మౌలిక వసతులు లేకపోవడం తో పాటు శవాలను ఎలక్ట్రిక్ మిషన్తో క్రిమేషన్ చేయడానికి 30 లక్షలతో ఏర్పాటు చేసిన ఆ మిషన్ పూర్తిగా తుప్పు పట్టి శిధిలవస్థకు చేరిందని ప్రజా ధనం వృధా అయిపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో రూపాయి అంత్యక్రియల పథకం ఉన్నప్పటికీ ఆ కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించకపోవడంతో పాటు పథకాన్ని రద్దు చేయడం జరిగిందని వెంటనే రూపాయి అంత్యక్రియల పథకాన్ని ప్రారంభించడంతోపాటు కాంట్రాక్టర్లకు చెల్లించాల్సిన బిల్లులను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. మన పక్కనే ఉన్న మంచిర్యాల్ లో మహాప్రస్థానం పేరిట స్మశాన వాటికను నిర్మించారని, అదే పద్ధతిలో మన స్మశాన వాటికను కూడా నిర్మించడంతోపాటు ఇప్పుడు ఉన్న స్థలం స్మశాన వాటికకు సరిపోదు.మరింత స్థలాన్ని కూడా స్మశాన వాటికకు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నగర కార్యవర్గ సభ్యులు మాటేటి శంకర్,శనిగరపు చంద్రశేఖర్, తొడుపునూరి రమేష్ కుమార్,కౌన్సిల్ సభ్యులు అబ్దుల్‌కరీం, కలువల జగన్, పోతరాజు నాగరాజు, సాధుల శివ తదితరులు పాల్గొన్నారు.



# చిదుగు గోవర్ధన్ గౌడ్‌ను పరామర్శించిన ప్రజాప్రతినిధులు నాయకులు

**ఎల్లారెడ్డిపేట,జూలై, (జనంసాక్షి 16) :**
రాజన్నసిరిసిల్ల జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు చిదుగు గోవర్ధన్ గౌడ్ అల్లుడు ఆకాష్ గౌడ్ మహరాష్ట్రలోని శ్రీరాంపూర్‌లో ఇటీవల హత్యకు గురి అయ్యాడు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్యతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు శ్రీరాంపూర్ వెళ్లి గోవర్ధన్‌గౌడ్‌ను, ఆకాష్ గౌడ్ కుటుంబ సభ్యులను కలిసి గురువారం పరామర్శించారు. అనంతరం ఆకాష్‌గౌడ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. సెస్ డైరెక్టర్ వరుస కృష్ణహరి, సింగిల్ విండో అధ్యక్షులు కృష్ణారెడ్డి, ఎల్లారెడ్డిపేట, తిమ్మాపూర్, బండలింగంపల్లి, గొల్లపల్లి సర్పంచ్‌లు ఎలగందుల నర్సింలు, అందె సుభాష్, బాలరాజునర్సగౌడ్, కొండ రమేష్‌గౌడ్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎలుసాని మోహన్‌కుమార్ యాదవ్, గొల్లపల్లి నరసింహారెడ్డి, కుంబాల మల్లారెడ్డి, నమిలికొండ శ్రీనివాస్, పిల్లి కిషన్, జబ్బార్, రాజన్నసిరిసిల్ల జిల్లా జైగౌడ ఉద్యమ అధ్యక్షులు పందిర్ల లింగంగౌడ్, మండల గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షులు గంట కార్తీక్‌గౌడ్, మండల గౌడ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు కోల నారాయణగౌడ్, ఎల్లారెడ్డిపేట గౌడ సంఘం అధ్యక్షులు గంట దేవగౌడ్, ఈ కార్యక్రమంలో పాల్గొని నివాళులర్పించి, పరమర్శించారు.

# డిగ్రీ మొదటి సంవత్సరం విద్యార్థులకు ఓరియెంటేషన్ ప్రోగ్రాం..

**- పట్టుదలతో చదవాలి:ప్రిన్సిపాల్ జైకిషన్ ఓజా..**

**గోదావరిఖని, జనంసాక్షి:**
స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మొదటి సంవత్సరం విద్యార్థులకు డిగ్రీ స్థాయిలో వివిధ అంశాలపై అవగాహన గురువారం కల్పించారు.ప్రిన్సిపాల్ జై కిషన్ ఓఝా అధ్యక్షతన అవగాహనా సదస్సు నిర్వహించారు.ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరే విద్యార్థులకు మాత్రమే ఏఈడీపీ (అప్రెంటిషిప్ ఎంబెడెడ్ డిగ్రీ ప్రోగ్రాం) కోర్సులు చదువుకునే అవకాశం ప్రభుత్వం కల్పిస్తుందన్నారు.ఈ కోర్సులలో చేరిన వారికి స్టయిఫండ్‌తో కూడుకున్న అప్రెంటిస్షిప్ చేసే అవకాశం వస్తుందని అన్నారు.మారుతున్న మార్కెట్ అవసరాలకు అనుగుణంగా బిఎస్సీ., హెల్త్ కేర్ మేనేజ్మెంట్, బికాం ఈ కామర్స్ ఆపరేషన్స్, బికాం., బిఎఫ్ఎస్ఐ మూడు జాబ్ ఓరియెంటెడ్ కోర్సులు ఆఫర్ చేస్తున్నామని చెప్పారు.కళాశాలలో ఉన్న ఇన్ఫ్రాస్ట్రక్చర్ సౌకర్యాలు,ఆట స్థలం, జిమ్,ఎన్ఎస్ఎస్,ఎన్‌సీసీ.,లైబ్రరీ,సాంస్కృతిక కార్యక్రమాలు, కోకరిక్యులర్ యాక్టివిటీస్ తదితర కోర్సులు ఉపయోగించుకొని గొప్ప క్రీడాకారులుగా, శాస్త్రవేత్తలగా, సామాజిక కార్యకర్తలుగా, క్రమశిక్షణ కలిగిన ఉన్నత అధికారులుగా, కళాకారులుగా ఉన్నత స్థాయిలో స్థిరపడి మంచి పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా తన ఇద్దరు పిల్లలను గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాయిన్ చేసినందుకు ఎలకలపల్లి వాస్తవ్యుడు రవీందర్ దంపతులను ప్రిన్సిపాల్,అధ్యాపకుల బృందం ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మొదటి సంవత్సరం విద్యార్థులు,వారి తల్లిదండ్రులు, అధ్యాపక,అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.ఈ సదస్సు కు కో-ఆర్డినేటర్లుగా వైస్ ప్రిన్సిపల్ ఏ.సాంబశివరావు,స్టూడెంట్ పేరెంట్ కమిటీ కన్వీనర్ డాక్టర్ జి.సుబ్బారావు వ్యవహరించగా, విమెన్ సాధికార విభాగం కో-ఆర్డినేటర్ డాక్టర్ జి.శారద సదస్సును నిర్వహించారు.

